సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 22 సెప్టెంబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 220




### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చిన తుగ్లక్‌రెడ్డి...

# తెలుగోడి ఆత్మగౌరవంపై దాడి

**అట్టుడికిన ఉభయ సభలు ● భగ్గుమన్న టిడిపి శ్రేణులు**

**రాష్ట్ర వ్యాప్తంగా నిరసన జ్వాలలు**













4,5

# నేను నీలాగే చేస్తే... కడపకు మీ నాన్న పేరుండేదా?

- పేరుమార్పుతో జగన్ రెడ్డి నీచప్రవృత్తి బయటపడింది
- చేతనైతే కడప స్టీల్ ప్లాంట్ కట్టి వైఎస్సార్ పేరు పెట్టుకో
- ఆవిర్భావం నుంచి టిడిపికి బిసిలే వెన్నెముక
- త్వరలో జయహో బిసి బేరి పేరుతో రాష్ట్రస్థాయి సదస్సు
- మేనిఫెస్టో రూపకల్పన బాధ్యత బిసి సాధికార కమిటీలకే
- అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల రుణం తీర్చుకుంటాం
- తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు

7



# మహాపురుషుడి మైలురాళ్లు



## పి.హెచ్.సి.

ప్రజల ఆరోగ్య అవసరాల కోసం
ప్రతి మండల కేంద్రంలో
ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని
ఏర్పాటు చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## విజన్ 2020...

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని
రంగాలకు ప్రాధాన్యతనిస్తూ
1999 జనవరి 26న
విజన్ 2020
ప్రవేశపెట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


క్రమశిక్షణా పూరితమైన
అభ్యుదయ
సమాజ నిర్మాణ శక్తిగా
యువతను
మలచడం నా ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


పాదయాత్ర హామీ
ఏమైంది జగన్ మోసపు రెడ్డి ?
తేది : 10-11-2017
స్థలం : కడప జిల్లా, ఎర్రగుంట
హామీ : పంట నూర్పిడికి ముందే గిట్టుబాటు ధర
95
95% హామీల అమలు అంటే ఇదేనా?
పంట నూర్పిడికి ముందే
గిట్టుబాటు ధర
ప్రజాసంకల్ప యాత్రలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హామీ
నేడు
గిట్టుబాటు ధర లేక చిత్తూరులో టమోటాలు, అనంతపురంలో కర్బూజా, పులివెందులలో అరటి, నెల్లూరులో నిమ్మకాయలు రోడ్డున పారబోస్తున్నారు.
మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు...

# తెలుగోడి ఆత్మగౌరవంపై దాడి

### అట్టుడికిన ఉభయ సభలు ● పెల్లుబికిన నిరసనజ్వాలలు

### టిడిపి సభ్యుల సస్పెన్షన్ ● హెల్త్ యూనివర్సిటీని ముట్టడించిన టిడిపి నేతలు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఒక ఉన్మాది, సైకో, నరరూప రాక్షసుడు పాలకుడైతే ఆ రాజ్యం ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 70ఎంఎంలో చూపుతున్నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలియాస్ తుగ్లక్ రెడ్డి. ఒక్కఛాన్స్ పేరుతో అధికారపగ్గాలను అప్పగించిన పాపానికి గత 40 నెలలుగా 5కోట్ల మందికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అరాచక పాలకుడు జగన్‌రెడ్డి వికృత చేష్టలకు పరాకాష్టగా నిలుస్తోంది ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం. కోట్లాది ప్రజల ఆరాధ్యదైవం, అన్న ఎన్టీఆర్... భారతదేశం లోనే తొలిసారిగా 1986లో హెల్త్ యూనివర్సిటీ స్థాపించగా... ఆయన సేవలకు గుర్తుగా చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి జగన్ తన శాడిజాన్ని మరోమారు ప్రజలకు రుచిచూపించారు. ఎటువంటి సంకేతాలు లేకుండా అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి తెల్లారేసరికి నిర్ణయాలు తీసుకునే జగన్ రెడ్డి... నిన్న అర్ధరాత్రి కూడా అదే పోకడ కొనసాగించారు. ఫలితంగా బుధవారం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం, ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనాలోచిత, అరాచక చర్యపై అసెంబ్లీ, శాసనమండలి అట్టుడికిపోయాయి. అసెంబ్లీలో టిడిపి సభ్యులను మార్షల్స్ బయటకు నెట్టి బిల్లు పాస్ చేసుకున్న సైకో సిఎం జగన్... శాసనమండలిలో తెలుగుదేశం సభ్యుల తీవ్ర అభ్యంతరాల నడుమ ఆమోదిచుకున్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారుస్తూ జగన్ తీసుకున్న నిర్ణయంతో తెలుగుప్రజలు ఆగ్రహవేశాలతో రగిలిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనజ్వాలలు పెల్లుబికాయి. ఊరూరా చీమలదండులా కదిలిన పసుపుసైన్యాన్ని అదుపుచేయడం పోలీసుల వల్ల కాలేదు. ఎక్కడికక్కడే తెలుగుదేశం కార్యకర్తలు రోడ్డెక్కారు. ముఖ్యమంత్రి జగన్ తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ఆందోళనలు ఉధృతంచేసి తాడో,పేడో తేల్చుకోవాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది.

### ఆగ్రహంతో ఊగిపోయిన టిడిపి శాసనసభ్యులు

ఏపీ అసెంబ్లీ 5వ రోజు ప్రారంభం నుంచే టీడీపీ సభ్యులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. హెల్త్ యునివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. టీడీపీ సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లులకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సమయంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్చాలన్న నిర్ణయంపై ఆగ్రహం చేశారు. టిడిపి సభ్యుల ఆగ్రహవేశాలతో ఖిన్నుడైన స్పీకర్ సీతారాం అసెంబ్లీ నుంచి టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. అయినప్పటికీ స్పీకర్ పోడియం వద్ద టీడీపీ సభ్యుల నిరసన కొనసాగించారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన టీడీపీ ఎమ్మెల్యేలు బిల్లు కాపీలను చింపి స్పీకర్ పై విసిరారు. ప్రాణాలైనా అర్పిస్తాం.. ఎన్టీఆర్ పేరును సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు. తన టేబుల్ పై ఉన్న పేపర్లను టిడిపి సభ్యులు లాగేయడంతో స్పీకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పేరు మార్పుపై బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. స్పీకర్ ఆదేశాలతో టీడీపీ సభ్యులను మార్షల్స్ బలవంతంగా బయటకు పంపారు. అనంతరం టిడిఎల్ పి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద టిడిపి ఎమ్మెల్యేలు జోహర్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. అసెంబ్లీ బయట టీడీపీ ఎమ్మెల్యేల ఆందోళన కొనసాగించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ పేరు మార్పు బిల్లుల ప్రతులను తగలబెట్టారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీతో వైఎస్ఆర్ కు ఏంసంబంధం?

### టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: 1986లో ప్రారంభమైన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు జగన్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరుమార్చడంపై చంద్రబాము స్పందిస్తూ తెలుగు దేశం పార్టీ దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తుంది. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఆయన మరణానంతరం 1998 లో మా ప్రభుత్వంలో ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టాము. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని నీ తండ్రి వైఎస్ఆర్ తో సహ ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రీ ఆలోచన చెయ్యలేదు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ ఆర్ పేరు పెట్టడం అర్థరహితం. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని ఈ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చుతుంది. వర్సిటీకి చెందిన 450 కోట్ల నిధులు సైతం బలవంతంగా కాజేసిన ఈ ప్రభుత్వం....ఏ హక్కుతో పేరు మార్చుతుంది? కనీసం స్నాతకోత్సవం నిర్వహణకు కూడా నిధులు లేకుండా చేసి...వర్సిటీ పరువు తీసి ఇప్పుడు పేరు మార్చుతారా? అసలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ కు ఏం సంబంధం ఉంది? దశాబ్దాల క్రితం ఏర్పాటైన సంస్థలకు ఉన్న పేర్లు మార్చి కొత్తగా మీ పేర్లు పెట్టుకుంటే మీకు పేరు రాదు.....వ్యవస్థలను, సంస్థలను నిర్మిస్తేనే పేరు వస్తుంది అనే విషయాన్ని సిఎం జగన్ తెలుసుకోవాలి. ప్రభుత్వం పిచ్చి ఆలోచనలు మానుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు... తెలుగోడి ఆత్మగౌరవంపై దాడి




### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని చుట్టుముట్టిన శ్రేణులు

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. యూనివర్సిటీ ఆర్చ్ ఎక్కి టీడీపీ జెండా పాతారు. గోడ దూకి వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ శ్రేణులను అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారు. మహిళలను సైతం పోలీసులు అమానుషంగా ఈడ్చుకుంటూ తీసుకెళ్లారు. పోలీసులు వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారంటూ ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు నినాదాలు చేశారు. భారీ పోలీసు వలయాలను ఛేదించుకొని టిడిపి నేతలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని ముట్టడించారు. ఒక కార్యకర్త హెల్త్ యూనివర్సిటీ పోర్టికో పైకి ఎక్కి తమ నిరసనను తెలియజేశారు. హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆందోళనకు దిగిన టిడిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్, టిఎన్ టియుసి అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజుతో సహా పలువురు టిడిపి నేతలను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి వ్యాన్ ఎక్కించారు. మరోవైపు సత్తెనపల్లి టిడిపి నేత మన్నే శివనాగమల్లేశ్వరరావు నేతృత్వంలో టీడీపీ శ్రేణులు నల్ల దుస్తులు ధరించి హెల్త్ యూనివర్సిటీ గేటువద్ద బైఠాయించారు. కొందరు గన్నవరం జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు.

### మండలి లో గందరగోళం - ఉద్రిక్తత

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు అంశంపై టిడిపి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన మండలి చైర్మన్ తిరస్కరించడంతో యువనేత లోకేష్ నేతృత్వంలో టిడిపి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ నినాదాలు చేశారు. పేరు మార్చడాన్ని నిరసిస్తూ చైర్మెన్ పోడియం చుట్టుముట్టారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారుస్తూ వైసిపి ప్రభుత్వం తెచ్చిన బిల్లు ఉపసంహరించుకోవాలంటూ నిరసన చేపట్టారు. మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఎన్టీఆర్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదంటూ విమర్శలు చేస్తూ దాడి చేసిన అధికార పక్షం ఎమ్మెల్సీలు ఎదురు దాడికి దిగారు. వైసిపి నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో టిడిపి సభ్యులు తీవ్రంగా ప్రతిఘటిస్తూ బాబాయ్ కి గొడ్డలిపోటు, చెల్లి కి వెన్నుపోటు, తల్లి ని గెంటేసిన అబ్బాయ్ అంటూ నినాదాలు చేశారు. చరిత్ర హీనుడు జగన్‌రెడ్డి అంటూ మండిపడ్డారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు తుగ్లక్ చర్య. వైఎస్ కి హెల్త్ యూనివర్సిటీకి సంబంధం ఎంటి? హెల్త్ యూనివర్సిటీ నెలకొల్పింది ఎన్టీఆర్ అని అన్నారు. టిడిపి సభ్యులు నినాదాలతో చేసేది లేక చైర్మన్ సభను వాయిదా వేశారు. సభ వాయిదా పడినా పోడియం దగ్గరే ఉండి టిడిపి సభ్యులు ఆందోళన కొనసాగించారు. టిడిపి సభ్యుల ఆందోళనకు బిజెపి, పిడిఎఫ్, ఇతర పార్టీల సభ్యులు సంఘీభావం తెలిపారు. సభ్యుల ఆందోళన నడుమే వైద్య,ఆరోగ్యమంత్రి విడదల రజని సభలో బిల్లు ప్రవేశపెట్టారు.

### జగన్ రెడ్డి దోపిడీపై ఆందోళన

మూడేళ్లలో జగన్ రూ. 2 లక్షల కోట్ల దోపిడీ చేశారంటూ నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపి శాసనసభ పక్షం బుధవారం ఉదయం ప్లకార్డులు చేతబూని అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అసెంబ్లీ సమీపంలో ని ట్రాఫిక్ పీఎస్ వద్ద సహజ వనరుల దోపిడీ పై తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. అవినీతిలో ఏ 1 జగన్‌రెడ్డి అంటూ నినాదాలు చేశారు. లేపాక్షి భూములు జగన్ కుటుంబం కబ్జా చేస్తే, ఖాళీ స్థలాలను వైసిపి ల్యాండ్ మాఫియా కబ్జా చేస్తోందని ఆరోపించారు. జగన్ రెడ్డి స్కాం రెడ్డి గా మారి, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని నేతల ధ్వజమెత్తారు. భూ, ఇసుక, మద్యం, మైన్స్, బియ్యం దోపిడీకి వైకాపా నేతలు పాల్పడుతున్నారంటూ అసెంబ్లీకి కాలినడకన వెళ్లారు. ఇసుకను మింగేస్తున్న వైసీపీ ఇసుకాసురులు అంటూ ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. జే బ్రాండ్స్‌తో జగన్‌రెడ్డి పేదల రక్తం తాగుతున్నారని నినాదాలు చేశారు. జగన్ వాకిట్లో గంజాయి చెట్లు, సెంటు భూమి పేరుతో ప్రజాధనం లూటీ అంటూ ప్లకార్డులు చేబూని నిరసన తెలిపారు. మైనింగ్ మాఫియా డాన్ గా జగన్ రెడ్డి ఉంటే, వైసీపీ నేతలు రేషన్ బియ్యం కొట్టేస్తున్నారని నేతల మండిపడ్డారు. ఎర్ర చందనాన్ని వైకాపా నేతలు ఏటిఎంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు.

# రాష్ట్ర చరిత్రలో నేడు చీకటి రోజు

◆ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

అమరావతి: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు ఏకపక్షంగా మార్చేశారు. హెల్త్ యూనివర్సిటీ వైయస్ కి ఎటువంటి సంబంధం లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో లోకేష్ మీడియాతో మాట్లాడుతూ... ఈరోజు రాష్ట్ర చరిత్రలో ఒక చీకటిదినంగా మిగిలిపోతుంది. 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రారంభించారు. జగన్ ఒక సైకో... ఆయన ముఖ్యమంత్రి అయిన నాటి నుండి మహనీయుల పేర్లతో ఉన్న సంక్షేమ కార్యక్రమాల పేర్లు మార్చేస్తున్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి చెందిన 400 కోట్ల రూపాయిలు నిధులు జగన్ కొట్టేశారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఎన్టీఆర్ మహనీయుడు, తెలుగు జాతి కి గర్వకారణం ఎన్టీఆర్. ఎన్టీఆర్ పేరు తొలగించడం తెలుగు జాతి ని అవమానించడమే. తెలుగు వారికి గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. దేశంలో మొదట సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ పేరు మార్చడానికి రహస్య క్యాబినెట్ నిర్వహించారు. ఇదే పద్దతి లో చంద్రబాబు గారు



ఆలోచించి ఉంటే పరిస్థితులు వేరే విధంగా ఉండేవి. చంద్రబాబు గారు వైఎస్ పేరు తొలగించలేదు. ఎన్టీఆర్ పేరు ఎందుకు తొలగించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి సిఎం అయ్యాక గతంలో తమిళనాడులో ఉన్న రాజకియం ఇక్కడ తీసుకొచ్చారు. ఇదే పద్దతి కొనసాగితే రాష్ట్రం పేరు కూడా మార్చేసే ప్రమాదం ఉంది. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు తో జగన్ చరిత్ర హీనుడు గా మిగిలిపోతాడు. ప్రజా సమస్యలు అనేకం ఉంటే జగన్ ప్రభుత్వం పేర్లు మార్చే పనిలో బిజీగా ఉంది. టిడిపి అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ పేరు పెట్టి తీరుతాం. ఎన్టీఆర్ పై అంత గౌరవం ఉంటే హెల్త్ యూనివర్సిటీ పేరు ఎందుకు మార్చారు? అన్న క్యాంటీన్ ఎందుకు ఎత్తేసారు? సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ పేరు ఎందుకు తొలగించారు. చంద్రబాబునాయుడు ఏనాడో జిల్లాలో వైద్య కళాశాల తీసుకొచ్చారు. ఇంజినీరింగ్ కళాశాలలు తీసుకొచ్చారు. అప్పుడు బహుశా జగన్ టెన్త్ పేపర్లు కొట్టేసి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాడని లోకేష్ ఎద్దేవా చేశారు.

# ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పువెనుక జగన్ అంతర్యమేమిటి?

**(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)**

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాత్రికి రాత్రి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చడం వెనుక కారణం ఏమై ఉంటుందనేది ఇప్పుడు అయిదుకోట్ల ఆంధ్రుల మెదళ్లను తొలుస్తున్న ప్రశ్న. అయితే ఎన్టీఆర్‌పై విషం చిమ్మేందుకు సైకో ప్రవృత్తి గల జగన్‌రెడ్డి ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మూడేళ్ల పాలనపై దాదాపు ప్రజల్లో తిరుగుబాటు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఏవిధంగా సమస్యలను పక్కదారి పట్టించాలా అని జగన్ వెదుకుతూ ఉన్నారు. తన కుట్రలు, కుతంత్ర ప్రణాళికలకు పెట్టింది పేరైన తన అంతరంగిక సలహాదారు ప్రశాంత్ కిషోర్ డైరక్షన్‌లో ఎన్టీఆర్ పేరుమార్చి ఆగ్రహంతో ఉన్న రాష్ట్రప్రజలను డైవర్ట్ చేయాలని నిర్ణయించారు. పికె డైరక్షన్‌లో జగన్‌రెడ్డి ఉన్మాద చర్యకు పరాకాష్టే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం. అయితే ఈ విషమై మరింత లోతుగా అధ్యయనం చేసిన తర్వాత సిఎం నిర్ణయం వెనుక అసలు కారణాలు కన్పించాయి. వాటిని చైతన్యరథం మీ ముందు ఉంచుతోంది.

### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్చడం వెనుక అసలు ఉద్దేశమేమిటి?

1. ప్రజాసమస్యలు, ప్రజలపై భారాలు పక్కదారి పట్టించడం.
2. అప్పులపై వస్తున్న విమర్శలను దారిమళ్లించడం
3. అమరావతి రైతుల పాదయాత్రకు వచ్చిన స్పందనను దృష్టిమళ్లించడం.
4. అసెంబ్లీ సమావేశాల్లో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం.
5. డిల్లీ మద్యం కుంభకోణంలో భారతీరెడ్డి పాత్రను కనుమరుగు చేయడం.

### తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

1. తెలుగువారికిప్రపంచవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన వ్యక్తి.
2. ముఖ్యమంత్రిగా విశేషసేవలు - 2రూపాయలకు కిలోబియ్యం - పక్కా ఇళ్లు, బిసిలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లు.
3. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్ర.
4. ఎన్టీఆర్ ను తెలుగుదేశం పార్టీ నుంచి ప్రజలకు దూరంచేసే కుట్ర.

### జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకించిన వైసిపి నేతలు

1. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్చి వైఎస్ పేరు పెడితే 151 మంది ఎమ్మెల్యేల్లో ఒక్కరూ స్వాగతించలేదు.
2. అసెంబ్లీ లాబీల్లో పేరుమార్చడం తప్పుడు నిర్ణయమని వైసిపి నేతలే మాట్లాడుకోవడం.
3. టిడిపి శాసనసభ్యులు బిల్లు ప్రతులను చించేసినా, ప్రభుత్వనిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోడియంలోకి దూసుకెళ్లినా వైసిపి మంత్రుల నుంచి స్పందన కరువు.
4. ఉమ్మడి 13 జిల్లాల్లో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నా వైసిపి నేతలు ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం.

### విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్

1. ప్రశాంతంగా ఉండే ఏపిలో రోజుకో కుట్ర. మూడు రాజధానుల పేరుతో ఒకసారి, కోనసీమ జిల్లాల పేరు విషయంలో మరోసారి, పోలవరం నిర్వాసితులు, ఎత్తు, పరిహారం వంటి విషయాల్లో చిచ్చు.
2. పర్యావరణం దెబ్బతింటుందని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తీరంలో కాలుష్యకారక పరిశ్రమల ఎ అనుమతులు.
3. కాపు రిజర్వేషన్లు రద్దుచేయడం, బిసి భవనాలను నిలిపివేయడం, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు తగ్గించడం.
4. జడ్జిలకు కుల, మతాలను ఆపాదించి విషం చిమ్మడం,
5. నిజాలను చెప్పే మీడియాకు కులాలను అంటగట్టడం.

### పథకాలన్నింటికీ జగన్ రెడ్డి పేరే!

1. ప్రభుత్వ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు పేర్లు పెట్టేటపుడు భావితరాలకు స్ఫూర్తి నిచ్చే వ్యక్తుల పేర్లు పెట్టడం. తరతరాలనుంచి వస్తున్న సాంప్రదాయాన్ని మంటగలిపి సొంత కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకునే పద్ధతికి తెరతీయడం.
2. టిడిపి అయిదేళ్లలో ప్రభుత్వ కార్యాలయాల భవనాల పేర్లు మార్చలేదు.
3. జగనన్న విద్యాదీవెన, జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న తోడు, జగనన్న విద్యాకానుక, జగనన్న సంపూర్ణ గృహహక్కు జగనన్న నవరత్నాలు,

### శకపురుషునికి ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు ఇదేనా?

1. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఏడాది ముందునుంచే ప్రపంచవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటుంటే రాష్ట్రంలో మాత్రం ఉన్నపేరును తొలగించి అవమానం.
2. రాజకీయాలకు అతీతంగా గౌరవించాల్సిన ఎన్టీఆర్‌ను అవమానించడం తెలుగుజాతిపై దాడి చేయడమే.
3. ఎన్టీఆర్ బిడ్డలపై పదేపదే తప్పుడు ప్రచారంతో అవమానాలకు గురిచేయడం.
4. శతిజయంతి ఉత్సవాలకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఎన్టీఆర్ ప్రతిష్టకు మచ్చతెచ్చేలా విమర్శలు.
5. ఎన్టీఆర్ పేరుతో పెట్టిన అన్నక్యాంటీన్లు రద్దు, ఎన్టీఆర్ వైద్యసేవ పథకం మార్పు.

# ఎన్టీఆర్ పేరును తొలగించడం దుర్మార్గం

**యూనివర్శిటితో వైఎస్సార్ కి ఏం సంబంధం?**

**గన్ని కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం**

**రాజమహేంద్రవరం:** పడగొట్టడం తప్ప కట్టడం చేతగాని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అదే పంథాలో మరో తుగ్లక్ నిర్ణయం తీసుకుని తెలుగు ప్రజల ఆగ్రహానికి గురయ్యారని గుడా మాజీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.ఆరోగ్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి వైఎస్సార్ పేరును పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద బుధవారం గన్ని కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.పెద్ద ఎత్తున తెలుగుదేశంపార్టీ శ్రేణులు తరలివచ్చి "హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తే పోరాడతాం...జోహార్ ఎన్టీఆర్... జోహార్ ఎన్టీఆర్... సిఎం డౌన్ డౌన్... సిఎం డౌన్‌డౌన్..."అంటూ నినాదాలు చేశారు. గన్ని కృష్ణ మాట్లా డుతూ ఏ యూనివర్సిటీ పరిధిలో ఉండే మెడికల్ కళాశాలలు వారి ఆధీనంలో ఉండేవని, దాని వలన కొన్ని నకిలీ సర్టిఫికెట్ల గందరగోళం ఏర్పడిన క్రమంలో 1986లో ఆరోగ్య యూనివర్సిటీ



ఏర్పాటుచేసి అన్ని మెడికల్ కళాశాలలను ఒకే యూనివర్శిటీ పరిధిలోకి తెచ్చారని పేర్కొన్నారు. ఇకనైనా ఇలాంటి తుగ్లక్ నిర్ణయాలు మానుకోవా లని, ఆరోగ్య వర్శిటికి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని గన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ దైవంగా భావించే ఎన్టీఆర్ పేరును తొలగించడం దుర్మార్గమని, ఈ నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతెదెపా రూరల్ మండల అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్,గంగిన హనుమంతరావు,ఆళ్ళ ఆనందరావు, మజ్జి పద్మ, జవ్వాది మురళీకృష్ణ,బూర దుర్గాంజనేయ రావు,కోసూరి చండీప్రియ, యిన్నమూరి రాంబాబు, ఉప్పులూరి జానకిరామయ్య, నిమ్మలపూడి గోవింద్, బుడ్డిగ రాధా,బత్తిన బ్రదర్స్, యర్రమోతు ధర్మరాజు, గౌరెల రమణ, నల్లం శ్రీను, శీలం గోవింద్,రాయి అప్పన్న, నల్లం ఆనంద్,పితాని కుటుంబరావు, మరుకుర్తి రవియాదవ్, శీలం గోవింద్,జక్కంపూడి అర్జున్, దారా అన్నవరం, మజ్జి శ్రీనివాస్, బిక్కిన సాంబ, విశ్వనాధరాజు, వంక శ్రీనివాస చౌదరి,బిక్కిన సాంబ, సెనివాడ అర్జున్, కవులూరి వెంకట్రావు, పల్లి సాయి, సంసాని ప్రసాద్,మోతా విజయరత్నం,గాడి శ్రీను,గేదల వెంకటరత్నం, సూరంపూడి అప్పాజీ, పండాడి రాజు, కొమ్మర్తి బాబ్జి,మోతా నాగలక్ష్మి,మహబూబ్ ఖాన్, వానపల్లి శ్రీనివాసరావు, కెవి శ్రీనివాస్,భమిడిపల్లి వెంకట రమణమూర్తి, దాసరి సాగర్,నాళ్ల రమేష్,కోటిపల్లి శేఖర్,ఎమ్మెస్సార్ శ్ఎఈను,విట్టు, కరణం రామారావు, జి.కొండబాబు, కోటిపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నేనూ నీలాగే చేస్తే... కడపకు మీ నాన్న పేరుండేదా?

## ఆవిర్భావం నుంచి టిడిపికి బిసిలే వెన్నెముక  మేనిఫెస్టో రూపకల్పన బాధ్యత బిసి సాధికార కమిటీలకే

## అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల రుణం తీర్చుకుంటాం  తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఎంతో ఘనచరిత్ర కలిగిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా నేను ఆలోచించినట్లయితే ఈరోజు కడపకు వైఎస్ఆర్ పేరు ఉండేదా అనిప్రశ్నించారు. జగన్ ఎలా పుట్టారో..ఏ లగ్నంలో పుట్టారో కానీ.. నోరెత్తితే అన్ని అబద్దాలే మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశంపార్టీ బిసి సాధికార సమితికమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం విజయవాడ ఎ1 కన్వెన్షన్ ఆవరణలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర అధ్యక్షవహించగా, ముఖ్యఅతిథులుగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుఎలా మార్చడానికి జగన్ ఎవరని నిలదీశారు. తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక ఎన్టీఆర్.. ఆయనపేరు మార్చి.. తెలుగువారందరినీ జగన్ అవమానించారని అన్నారు. మెడి కల్ యూనివర్సిటీని ఎన్టీఆర్ ఏర్పాటుచేస్తే... మెడికల్ ఎడ్యుకేషన్‌కు తాను ప్రాధన్యతనిచ్చానని చెప్పారు. నేను తలుచుకుంటే కడపజిల్లాకు వైఎస్ఆర్ పేరు ఉండేదా, హార్టికల్చర్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ పేరు కొనసాగేదా? మీకు చేతనైతే కడప స్టీల్ ప్లాంటు కట్టి మీ నాన్న పేరు పెట్టుకోండి. లేకపోతే ఏదైనా ప్రాజెక్టు నిర్మించి పేరుపెట్టుకోండి. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చే అధికారం మీకు ఎవరిచ్చారు? పేరు మార్చడం వల్ల జగన్ తన నీచబుద్ధి బయటపెట్టుకున్నారు.పేర్లు మార్చడం తనకు చేతకాదా.. అని ప్రశ్నించారు.సమావేశంలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

### బీసీలే టిడిపికి వెన్నెముక!

తొలి నుంచి టీడీపీకి వెన్నెముక బీసీలే. తెలుగుదేశం ఆవిర్భావంతోనే బిసిలకు గుర్తింపు, రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభించింది. టీడీపీ వచ్చాక బీసీల్లో నాయకత్వం పెరిగింది. పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా నిలుస్తున్న బీసీలకు టిడిపి ఎప్పుడూ రుణపడి ఉంటుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చేసింది టీడీపీనే, జగన్ వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారు. జగన్ చర్యల వల్ల.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సుమారు 16,800మంది బీసీ నేతలకు అధికారం దూరమైంది. బీసీకి చెందిన ఎర్రన్నాయుడుకు గతంలో కేంద్ర కెబినెట్‌లో అవకాశం కల్పించాం. గత ఎన్నికల్లో కొద్దిమంది బీసీలు వివిధ కారణాల వల్ల పక్కపార్టీకి వెళ్లారు. అయితే ఈ మూడున్నరేళ్ల కాలంలో జగన్ అరాచక పాలన చూశాక బీసీలు తిరిగి టీడీపీకి వచ్చేస్తారనే నమ్మకం ఉంది. జగన్ బీసీల కోసం 56 కార్పొరేషన్లు పెట్టారు. కానీ ఒక్క లోన్ అయినా ఇచ్చారా? జగన్ హయాంలో 56 బీసీ కులాల కార్పొరేషన్ల ఛైర్మన్లు తమకొద్దీ పదవులు అనే స్థాయికి వచ్చారు. బీసీ కులాల కార్పొరేషన్ల ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రజాధనం జగన్ జేబుల్లోకి వెళ్తోంది. ప్రతి సాయంత్రం తాడేపల్లిలో కూర్చొని జగన్ తన గల్లా పెట్టెపై లెక్కలేసుకుంటున్నారు. ఏదోక రోజు జగన్ పాపాలపుట్ట పగలడం ఖాయం. రాష్ట్రాన్ని పాలించడం చేతకాని జగన్ త్వరలోనే జగన్ కాడి పడేస్తాడు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేం సిద్ధంగా ఉన్నాం. జగన్‌లో పిరికితనం అభద్రతా భావం అలముకున్నాయి.అసెంబ్లీలో జగన్ అసహనంతో కన్పిస్తున్నారు...అచ్చెన్న పులిలా పోరాడుతున్నాడు.



### బిసిల రుణం తీర్చుకుంటాం!

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించబోతోంది. ఎన్నికల్లో గెలిచాక 142 బీసీ కులాల నుంచి నాయకత్వాన్ని పెంచుతాం. బిసిల రుణం తీర్చుకుంటాం. టీడీపీ ఏర్పాటు చేసిన బీసీ సాధికారిత సమితి బీసీ సమస్యలపై అధ్యయనం చేస్తుంది. మేనిఫెస్టోలో ఏయే అంశాలు పెట్టాలో బీసీ సాధికారిత సమితినే సూచిస్తుంది. త్వరలోనే జయహో బీసీ బేరీ నిర్వహిస్తాం. ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తాం. అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో అంశాలు అమలు చేస్తాం. జగన్ వచ్చాక విధ్వంసక పాలన సాగిస్తున్నారు.బడుగు,బలహీన వర్గాలే తనకులం.. బీసీలకు ప్రతినిధిగా భావించి పేదవాడి కోసం టీడీపీ సంపద సృష్టిస్తోంటే.. జగన్ ఆ సంపదను కొల్లగొడుతున్నారు. జగన్ ప్రభుత్వంలో అందరికిచ్చే పథకాలే బీసీలకు ఇచ్చారు.. కానీ ప్రత్యేకంగా బీసీలకు ఏమీ ఇవ్వడంలేదు.

### అడుగడుగునా బిసిలకు వేధింపులు!

బిసిలను వేధించడమే లక్ష్యంగా జగన్ రెడ్డి పాలన సాగుతోంది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బిసిలను హత్య చేయడం, బిసి నేతలపై అక్రమ కేసులు బనాయించి వేధించడం పరిపాటిగా మారింది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తెలుగుదేశంపార్టీ బిసిలకు అండగా నిలుస్తుంది. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. జగన్‌రెడ్డి బీసీ సబ్ ప్లాన్ పక్కన పెట్టేశారు. మూడేళ్లలో బీసీలకు ప్రత్యేకించి ప్రత్యేకంగా ఒక్క రూపాయైనా ఖర్చు పెట్టారా? ఆదరణ పనిముట్లు గోడౌన్‌లలో బెదుతున్నారు. లెటర్ ఇచ్చినందుకే అచ్చెన్నను 84 రోజుల పాటు జగన్ జైల్లో పెట్టించారు. నిర్మాణ రంగంలో అందరూ బీసీలే ఉన్నారని.. ఆ రంగాన్ని భ్రష్టు పట్టించారు. 20లక్షల మంది మత్స్యకారులు ఉంటే లక్ష మందికే సాయం చేశారు. చేనేత ల సబ్సిడీకి కోతలు పెట్టారు. బీసీ మాజీ మంత్రులపై అక్రమ కేసులు పెట్టారు. వైసిపి అధికారంలోకి వచ్చా క 39 మందిని రాజకీయ హత్యలు చేస్తే... అందులో 26 మంది బీసీలు ఉన్నారు. పల్నాడులో హత్యలతో బీసీలను టార్గెట్ చేసి చంపేస్తున్నారు. బీసీలు అంటే అంత అలుసా? టిడిపి అధికారంలోకి రాగానే బిసిలను వేధించిన అందరి భరతం పడతాం.

### యువతకు జగన్ మందుషాపు ఉద్యోగాలిచ్చారు!

అయిదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తాను యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తే జగన్ వచ్చాక యువతకు వాలంటీర్లు, చేపల కొట్లు..మద్యం దుకాణాల్లో ఉద్యోగాలిస్తున్నారు. జగన్ విధ్వంసపాలన వల్ల ఏపీకి పరిశ్రమలు ఇప్పట్లో రావు. ఉపాధి,ఉద్యోగాలు వచ్చే అవకాశం కూడాలేదు. విశాఖ ఐటీ హబ్, రాయలసీమను హార్డ్‌వేర్ హబ్ చేయాలనుకున్నాం.జగన్ రాష్ట్రాన్ని సోమాలియా, శ్రీలంకలా మారుస్తున్నారు. పిల్లల భవిష్యత్ కోసం టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసర ఉంది. కమలహాసన్‌ను మించిన నటుడు జగన్. నాటకాలు బాగా వేస్తాడు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎంపీ కేశినేని నాని, గౌతు శిరీష, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ,కాల్వ శ్రీనివాసులు,నెట్టెం రఘురామ్, విజయవాడ ఎంపీ కేశినేని నాని, మాజీ ఎంపిలు కొనకళ్ళ నారాయణ, నిమ్మల కిష్టప్ప, టిడిపి ప్రధాన కార్యదర్శులు పంచుమర్తి అనురాధ, బుద్దా వెంకన్న, గౌతు శిరీష, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి బిసి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య వాసంశెట్టి, నాగుల్ మీరా, వై.నాగేశ్వరరావు(యాదవ సంఘం), వీరంకి వెంకట గురుమూర్తి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, తూర్పు కాపు సాధికార సమితి కన్వీనర్ కంది మురళి నాయుడు, గౌడ సాధికార కన్వీనర్ అశోక్ గౌడ్, యాదవ సాధికార కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్, ఎంబిసి కన్వీనర్ పెండ్ర రమేష్, బిసి సెల్ నాయకులు నాగ బాబు, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కోసమే తెలుగు దేశం



# తెలుగుదేశంతోనే బిసిలకు సామాజిక న్యాయం

## బిసి సాధికార కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో వక్తల మనోగతం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

### టిడిపికి అండగా నిలచింది వెనుకబడిన వర్గాలే

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అయిదుగురు రెడ్లకు రాసిచ్చి సామాజిక న్యాయం అంటూ పదేపదే వల్లెవేయడం హాస్యాస్పదంగా ఉంది. నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినంతవరకు బిసిలం కేవలం ఓటు వేయడానికి ఉపయోగపడ్డామే తప్ప ఎందులో కూడా మన భాగస్వామ్యంలేదు. బలహీనవర్గాలవారికి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అవకాశం వచ్చిందంటే అది తెలుగుదేశం పార్టీ,ఎన్టీరామారావు, చంద్రబాబు చలవే.

టీడీపీ పుట్టి 40 సంవత్సరాలు పూర్తయింది. సుదీర్ఘ పాలనలో టీడీపీ అనేక కష్టాలు, బాధలు ఎదుర్కొంది. అనేకసార్లు గెలిచాం, ఓడాం. గెలిచినా, ఓడినా అండగా ఉంది బీసీ వర్గాలే. దురదృష్టవశాత్తు 2019ఎన్నికల్లో యామ రపాటుకు గురయ్యాం. ఒక దొంగ రాష్ట్రమంతా తిరిగి మాయమాటలు చెప్పాడు. ఆచరణకాని హామీలిచ్చాడు. మూడున్నర సంవత్సరాలుగా నరకంఅనుభవిస్తున్నాం. జగన్ను సీఎంచేసి బీసీ వర్గాలు పూర్తిగా నష్టపోయారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించు కుందాం.

### బలహీనవర్గాలకు గుర్తింపు ఇచ్చింది టిడిపినే

**- టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర**

బలహీన వర్గాలకు గుర్తింపునిచ్చిన పార్టీ టీడీపీనే. టీడీపీని 9నెలల్లో అధికారంలోకి తెచ్చిన ఘనత బీసీలది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చే వరకు బీసీలకు స్వాతంత్ర్యం రాలేదు. బీసీలు అన్ని రంగాల్లోనూ వెనక్కినెట్టబడ్డారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లను చంద్రబాబు కల్పించారు. కేంద్ర మంత్రులను చేశారు.

బీసీలను రాజ్యాధికారంలోకి తెచ్చారు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టులిచ్చి అండగా నిలబడ్డారు. నేడు జగన్ బీసీలను బలహీనులుగా చేస్తున్నాడు. బీసీల సత్తా ఏంటో చూపించాల్సిన సమయం వచ్చింది. రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షనిస్టులు బీసీలపై దాడులు చేశారు. మళ్లీ బీసీలను బానిసలుగా చేయాలని జగన్చూస్తున్నారు బీసీలను చంద్రబాబు అన్ని విధాల అభివృద్ధిలోకి తెచ్చారు, విదేశాల్లో చదువుకునేందుకు విదేశీ విద్య పథకం ద్వారా అవకాశం కల్పించారు.

### మళ్లీ టిడిపి వస్తేనే బిసిలకు న్యాయం

**- మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప**

కాంగ్రెస్ హయాంలో బీసీలను ఎదగకుండా తొక్కేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి బీసీలకు రాజ్యాధికారం ఇవ్వడం ప్రారంభమైంది. బీసీలు నేడు రాజ్యాధికారంలోకి వస్తున్నారంటే అన్నగారి దయవల్లే. ఏకపక్షంగా వైసీపీ ఎన్నికలు నిర్వహించి గెలిచినా స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా బీసీలకు అన్యాయం చేస్తుంది. మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

### చంద్రబాబు హయాంలో బిసిలకు గౌరవం

**- మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు**

చంద్రబాబు బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి గౌరవించారు. నాకు ఎంపీ సీటు ఇచ్చింది టీడీపీనే. పవిత్రమైన ఉన్నతస్థానం టీటీడీ చైర్మన్గా సుధాకర్ను నియమించిన ఘనత టీడీపీదే. బీసీలు మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి. వైసీపీ పాలనలో బీసీల బతుకులు బుగ్గిపాలయ్యాయి. చంద్రబాబు సీఎం అయితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

### వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిసిలపై వేధింపులు

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ**

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి బీసీలను అకారణంగా వేధిస్తోంది. టీడీపీ హయాంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారు చంద్రబాబు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు ఇచ్చిన పదవులు అలంకారప్రాయంగా ఉంది. విదేశీ విద్య పథకాన్ని జగన్ తీసేసి అన్యాయం చేశారు. బీసీలకు సంక్షేమ విషయంలో వైసీపీ ప్రభుత్వం అబద్ధాలాడుతోంది. మూడున్నరేళ్లలో బీసీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలను వైసీపీనాయకులు వేధింపులకు గురిచేస్తున్నారు. అయినా వెనక్కి తగ్గకుండా పోరాడుతున్నాం. చంద్రబాబుగారు సీఎం అయ్యే వరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలి.

### ఎన్టీఆర్ సిఎం అయ్యాకే బిసిలకు స్వాతంత్ర్యం

**- శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం**

1983లో ఎన్టీఆర్ సీఎం అయ్యాకే ఏపీలోని బీసీలు స్వాతంత్ర్యం వచ్చింది.అంతకు ముందు గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగానే చూశారు. గొర్రెలిస్తాం, బర్రెలిస్తామని ఏమార్చి ఓట్లు దండుకున్నారు. ఎన్టీఆర్ వచ్చాకే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. చంద్రబాబు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే, జగన్రెడ్డి దాన్ని 24శాతానికి దిగజార్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవిలో బీసీని కూర్చోబెట్టిన ఘనత చంద్రబాబుది. చంద్రబాబు సీఎంగా ఉండగా 36వేల కోట్లకుపైగా బీసీలకు కేటాయించి ఖర్చు చేశారు. వైసీపీ వచ్చాక బీసీలకు 15వేల కోట్లు కేటాయించి,వాటిని దారిమళ్లించి అన్యాయం చేశారు.

### బిసి ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు

**- మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు**

వచ్చే ఎన్నికల్లో బీసీల ప్రభంజనాన్ని ఏశక్తి అడ్డుకోలేదు. టీడీపీ పునాదులు బీసీలే. చంద్రబాబు చల్లని నీడలో బీసీలు అభివృద్ధి తథ్యమని తెలుస్తోంది. రాష్ట్రాన్ని విధ్వంసకరశక్తి పరిపాలిస్తోంది. ఈ పాలనలో బీసీలు నలిగిపోతున్నారు. బీసీ ఆడపడుచులు అల్లాడుతున్నారు. బీసీలంతా ఒకేగూటికి రావాల్సిన సమయం ఆసన్నమైంది. ఏపీకి చంద్రబాబు పాలనను తెచ్చుకోవడానికి బీసీలు కంకణబద్ధులు కావాలి. బీసీలను దోచుకోవడం, వాళ్లను మోసం చేయడం జగన్ నేతృత్వంలోనే జరుగుతోంది. బీసీలకు అన్యాయం చేస్తున్నవారిలో ప్రథమ ముద్దాయి జగన్. దుర్మార్గపు పాలనకు అంతం పలకాల్సింది బీసీలే. రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చూపించాలి.

### టిడిపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీమంత్రి పితాని సత్యనారాయణ**

టీడీపీ బలహీనవర్గాలవారి పార్టీగా 1983నుండి నడుస్తోంది. పార్టీకి దూరమైన బీసీలను మళ్లీ పార్టీలోకి తీసుకొస్తాం. బీసీ సాధికార సమితి రానున్నకాలంలో కిందిస్థాయిలోకి వెళ్లి బీసీలందరి అవసరాలు తెలుసుకోవాలి. వారందరికీ భరోసాకల్పించాలి. పార్టీని అధికారంలోకి తెచ్చి, బీసీల అభ్యున్నతికి కృషి చేయాలి. బీసీ వృత్తుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి. వైసీపీ తెచ్చిన కార్పొరేషన్లకు విధులు, నిధులు లేవు... చైర్మన్లు, సిబ్బందికి వేతనాలు లేవు.

### టిడిపి హయాంలోనే బిసిలకు మెరుగైన పథకాలు

**- ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, అంగర రామ్మోహన్**

బీసీ సబ్ ప్లాన్తో సంబంధం లేకుండా బీసీలకు పథకాలు అమలుచేశాం. బీసీల రిజర్వేషన్ను తగ్గించి జగన్ బీసీలకు అన్యాయం చేశారు. టీడీపీని అధికారంలోకి తెచ్చుకుని బీసీల అభివృద్ధిని నిలబెట్టుకోవాలి. మారుమూల గ్రామాల్లో ఉన్న మమ్మల్ని బీసీ వర్గాల నుండి ప్రజాప్రతినిధులనుచేసిన ఘనతటీడీపీది టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు భవిష్యత్తు... లేదంటే పతనమే.

### ఏ ఏర్పాట్లు చేయకపోయినా తరలివచ్చారు!

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న**

బలహీనవర్గాలకు చెందిన ఈ సదస్సుకు వాహనాలు పెట్టలేదు, కనీసం భోజనాలు పెట్టకపోయినా ప్రభంజనంగా ఉన్నారు. చంద్రబాబు అండతో ఉన్నత పదవులు చేపట్టిన కొందరు కృష్ణాజిల్లా నేతలు ఆయనపై విషం గక్కుతున్నరు. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ దేశం వదిలి పారిపోయేవాళ్లలో ఈ ముగ్గురే మొదటి వరుసలో ఉంటారు. వందలాది బీసీ నాయకులను అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుదే. అసెంబ్లీలో ఒక కులాన్ని టార్గెట్ చేసి వైసీపీ దాడిచేస్తోంది. రూ.5లక్షల కోట్లు దోచుకున్న గజదొంగ జగన్. కుల,మత విద్వేషాలతో రాష్ట్రాన్ని చీల్చాలని వైసీపీ ప్రయత్నం చేస్తోంది. రానున్న కాలంలో లోకేష్ పాదయాత్రలోనూ వైసీపీ అనేక ఆటంకాలు సృష్టిస్తుంది. అలాంటి వారిని తరిమికొట్టడానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలి.

### టిడిపికి అండ, దండ బిసిలే

**- ప్రకాశం జడ్ పి మాజీ చైర్మన్ నూకసాని బాలాజీ**

బడుగు,బలహీనవర్గాలకు అండగా నిలిచే పార్టీ కేవలం టీడీపీనే. బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది టీడీపీనే. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుండే బీసీల అభ్యున్నతి ప్రారంభమైంది. 600 నామినేటెడ్ పోస్టులను సొంత సామాజికవర్గానికి జగన్ కట్టబెట్టుకున్నారు. పనికిరాని పదవులను బీసీలకు కట్టబెట్టి జగన్ బీసీలను అవమానిస్తున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా బీసీలకు ఇచ్చిన దాఖలాలు లేవు. బీసీలను మభ్యపెట్టడానికే బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు, చంద్రన్న బీమాతో బడుగు, బలహీన వర్గాలను ఆదుకున్నది టీడీపీ. యావత్ రాష్ట్రం సిగ్గుతో తలదించుకునేలా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరులో వైఎస్ఆర్ పేరు చేర్చడం దుర్మార్గం. టీడీపీ అధికారంలో ఉండగా ఏ పేరూ మార్చలేదు.

# ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పుపై ప్రముఖుల నిరసన

## వైసీపీ నేతలతోపాటు బీజేపీ, పీడీఎఫ్, జనసేన, సీపీఐ వ్యతిరేకత

అమరావతి: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పేరును మార్చడాన్ని టీడీపీతోపాటు బీజేపీ, జనసేన, సీపీఐ కూడా వ్యతిరేకించాయి. పేరు మార్పు బిల్లును ఉపసంహరించుకోవాలన్న టీడీపీ డిమాండ్‌కు శాసనమండలిలో పీడీఎఫ్, ఎస్టీయూ, బీజేపీ సభ్యులు కూడా మద్దతు పలికారు.

రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణరాజు, అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఆ పార్టీ ఎంపీలు సీఎం రమేష్, సుజనాచౌదరి, ఎమ్మెల్సీ మాధవ్, ఆపార్టీ నేత కన్నా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తులసిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ వంటి వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రముఖుల అభిప్రాయాలు వారి మాటల్లోనే....

### తెలుగు జాతికి ఇదో దుర్దినం



తెలుగు జాతికి ఇదో దుర్దినం. ఎన్టీఆర్ పేరు తీయడానికి మనసెలా వచ్చిందో. బిల్లు వెనక్కి తీసుకునే వరకు పోరాడతాం. అధికారంలోకి వచ్చాక మేం ఇలానే ఉంటే వైఎస్ పేరు, విగ్రహాలు ఎక్కడా మిగలవని గ్రహించాలి. తమ్మినేని ఇప్పుడు స్పీకర్గా ఉన్నారంటే అది ఎన్టీఆర్ పెట్టిన రాజకీయ భిక్షే.

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

### పేరు మార్పు నిర్ణయం సమర్థనీయం



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పును ఖండిస్తున్నాను. ఎన్టీఆర్ ఆలోచనకు వాస్తవరూపమే హెల్త్ వర్సిటీ. పేరు మార్పు నిర్ణయం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదు.

- ఎంపీ కేశినేని నాని

### ఎన్టీఆర్ పేరు మార్పు దుర్మార్గం



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు దుర్మార్గం. రాష్ట్రంలో ఇక ఎవరి పేరు అవసరం లేదనుకుంటున్నారా? వైసీపీ ప్రభుత్వం.. స్టిక్కర్ ప్రభుత్వంగా మారింది. చివరికి రాష్ట్రాన్ని జగనాంధ్రప్రదేశ్ గా మారుస్తారు. అహంకారం తలకెక్కితే ఇలాంటి నిర్ణయాలే ఉంటాయి. పేరు మార్పు సరైన చర్యేనా అని సొంత పార్టీ నేతలతో సీక్రెట్ ఓటింగ్ పెడితే జగన్ కే తెలుస్తుంది. సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ఉండాలని ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలకు దిగుతోంది.

- పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్

### జగన్‌కు రంగులు, పేర్ల పిచ్చ ముదిరింది



సీఎం జగన్‌కు రంగుల పిచ్చి, పేర్ల పిచ్చి ముదిరింది. జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.

- ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

### దేశంలోనే తొలిసారిగా ఆరోగ్య వర్సిటీని ప్రారంభించిన ఎన్టీఆర్



దేశంలోనే తొలిసారిగా ఆరోగ్య వర్సిటీని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఎన్టీఆర్ సేవలను గుర్తుగా పేరు పెడితే మార్చడమేంటి? జగన్‌ను పిచ్చాసుపత్రికి పంపాలి. ఎన్టీఆర్ పేరు మార్పు తెలుగు వైభవంపై దాడి. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వివిధ సంస్థలకు కాంగ్రెస్ నేతల పేర్లు పెట్టారు.

- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

### చరిత్రహీనుడిగా నిలిచిపోనున్న జగన్



హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించక పోతే జగన్ చరిత్ర హీనుడిగా నిలిచిపోతారు. ఎన్టీఆర్ యూనివర్శిటీకి తన తండ్రి పేరు పెట్టుకోవడానికి వైఎస్ఆర్ ఏమైనా పునాదులు వేశారా? లేక జగన్‌రెడ్డి పూర్తి చేశారా? యూనివర్సిటీ అభివృద్ధికి జగన్ రెడ్డి చర్యలు తీసుకోలేదు. యూనివర్సిటీ నిధులు మాత్రం రూ.400 కోట్లు లాక్కున్నారు. వైసీపీ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు.

- మాజీ మంత్రి పీతల సుజాత

### అధికార మదం తలకెక్కిన జగన్



ఏపీ సీఎం జగన్‌కు పిచ్చి బాగా ముదిరింది. జగన్‌కు అధికార మదం తలకు ఎక్కే పేర్లు మార్పు చేస్తున్నారు. బుద్ధి, జ్ఞానం లేకుండా వైసీపీ ఎమ్మెల్యేలు ఎలా ఆమోదించారు?

ఎన్టీఆర్ అభిమానులమని చెప్పుకునే వైసీపీ నేతల చర్య సిగ్గుచేటు. జగన్ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గరకు పడింది. ఎన్టీఆర్ పేరు తొలగింపుపై ప్రతి తెలుగువాడు తిరగబడాలి. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు పోరాటం.

- బీజేపీ ఎంపీ సీఎం రమేష్



టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం పెట్టిన పేర్లన్నీ మారిస్తే ఏం చేస్తారు?

- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు

### వివాదానికి తెరలేపిన జగన్



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చి సీఎం జగన్ వివాదానికి తెరలేపారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుతో వైఎస్ఆర్ ఆత్మ శాంతించదు. ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్ఆర్ పేరు పెట్టాలనుకోవడం దురదృష్టకర పరిణామం. 1986లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఏపీ వర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఏర్పాటు చేశారు. 1998లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో హెల్త్ వర్సిటీ ఫౌండర్ ఎన్టీఆర్ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. కోట్లాది తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్‌కు అవమానం జరిగితే ఎవరూ చూస్తూ ఊరుకోరు. జగన్ రెడ్డి తగుమూల్యం చెల్లించుకోక తప్పదు.

-మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

### జగన్ నిరంకుశత్వానికి నిదర్శనం



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు దుర్మార్గపు ఆలోచన. ఇది జగన్ రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనం. జగన్ రెడ్డి తీరు సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది అన్నట్లుగా ఉంది. పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా తల్లినే తీసేసిన వారికి ఎన్టీఆర్ పేరు తీసేయడంలో ఆశ్చర్యం లేదు.

- మాజీ మంత్రి ఆలపాటి రాజా

### తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవానికిప్రతీక. ఎన్టీఆర్ పేరును కదిలించడం మంటే మీ మరణశాసనం మీరు రాసుకున్నట్లే. ప్రతి ఇంట్లో పుట్టబోయే బిడ్డకు కూడా వైఎస్ఆర్ పేరు పెట్టాలన్న జీవో తెస్తారేమో.

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

### జగన్‌కు బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి



ఎన్టీఆర్ వర్సిటీకి పేరు మార్చడం దుర్మార్గం. ఇలాంటి చర్యలతో సీఎం జగన్‌ను చరిత్ర క్షమించదు. జగన్‌కు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడం అంటే ఎన్టీఆర్‌ను, తెలుగు జాతిని అవమానించడమే. వైసీపీ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. ఇలాంటి దుశ్చర్యలతో సీఎం జగన్ చరిత్ర హీనుడు కావడం ఖాయం.

- మాజీ మంత్రి అమరనాథ్

## పాలనలో మార్పు తేలేక.. పేర్లు మార్పు



పాలనలో మార్పు తేలేక..పేర్లను మారుస్తున్నారు. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడం ప్రతీకార చర్యే. పాత పథకాలన్నిటికీ పేరు మార్చి కొత్త పథకాలుగా చెప్పుకుంటున్నారు. తండ్రి కొడుకులది ఒకే పాలన పేర్లు మార్చటం తప్ప చేసింది లేదు.

- మాజీ మంత్రి జవహర్

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు దుర్మార్గం



పరిపాలన చేతకాక గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి తమపేరుతో స్టిక్కర్లు వేస్తున్నారు. వర్సిటీ ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ పేరు అర్ధరాత్రి ఆన్లైకన్ ఆమోదాలతో తొలగించాలన్న జగన్రెడ్డి నియంతృత్వ పోకడలకు ప్రజలు బుద్ధిచెప్తారు.

- మాజీ మంత్రి దేవినేని ఉమ

## ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



జగన్ తుగ్లక్ చర్యలను ప్రజలు అడ్డుకోవాలి. ఇప్పుడు ఎన్టీ ఆర్ పేరును ఎందుకు మార్చాల్సి వచ్చిందో చెప్పాలి. కొత్త సంప్రదాయాలతో ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి.

- మాజీ మంత్రి చినరాజప్ప

## మాజీ సీఎం పేరు మార్చడం సంస్కారం కాదు



ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పును ఖండిస్తున్నాం. మాజీ సీఎం పేరు మార్చడం సంస్కారం కాదు. ఎన్టీఆర్ తమ గురువు అనే కొడాలి నాని, దేవినేని అవినాశ్, వంశీ పార్టీకి రాజీనామా చేయాలి. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా పోరాడాలి. లేదంటే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు?

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

## పేర్లు మార్చడం తప్ప జగన్ చేసిందేమీలేదు



ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు హేయం, జగన్ అధికారంలోకి వచ్చాక పేర్లు మార్చడం తప్పు కొత్తగా చేసిందేమి లేదు. జగన్కున చేతనైతే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి వైఎస్సార్ పేరు పెట్టుకోవాలి.

- టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

## కొత్త వర్సిటీ ఏర్పాటు చేసి వైఎస్ఆర్ పేరుపెట్టండి



వైసీపీ ప్రభుత్వానికి చేతనైతే నూతనంగా యూనివర్శిటీలు ఏర్పాటు చేసి వైఎస్ఆర్ పేరు పెట్టాలి. ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. త్వరలోనే తగిన బుద్ధి చెబుతారు.

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం



ఎన్టీఆర్ వర్శిటీ పేరు మార్చాలనుకోవడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం. ఎన్టీఆర్ పేరు చెరిపితే చెరిగిపోయేది కాదు. ఎన్టీఆర్ పేరు మార్చడం అంటే తెలుగుజాతిని అవమానించడమే.

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

## ఎన్టీఆర్ జిల్లా పేరు మార్చినా వింతేమీకాదు



రేపో మాపో ఎన్టీఆర్ జిల్లా పేరు మార్చినా వింతేమీ కాదు. ఈ ప్రభుత్వం ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు.

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి

## తెలుగు జాతికి జరిగిన అవమానం



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం సిగ్గుమాలిన చర్య. వైసీపీ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడింది. ఎన్టీఆర్ అంటే పేరు కాదు తెలుగువారి ఆత్మగౌరవం. నేడు అసెంబ్లీలో తెలుగు జాతికి జరిగిన అవమానంగా తెలుగు ప్రజలు భావిస్తున్నారు.

- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

## జగన్నుల చరిత్ర క్షమించదు



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి పేరు మార్చడం హేయం. హెల్త్ వర్సిటీకి వైఎస్ఆతర్ ఏం చేశారు?. యూనివర్సిటీ నిధులు రూ.400 కోట్లు జగన్ లాక్కున్నారు. తెలుగునాట వైసీపీ చర్యలతో చరిత్ర మసకబారుతోంది. జగన్నుట చరిత్ర క్షమించదు. 35 ఏళ్ల చరిత్రను మూడేళ్ల తుగ్లక్ పాలన వక్రీకరించడం బాధాకరం.

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి

## హెల్త్ వర్శిటీ అభివృద్ధికి వైఎస్ఆసర్, జగన్ ఏం చేశారు?



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడం దుర్మార్గం. హెల్త్ యూనివర్శిటీ అభివృద్ధికి వైఎస్ఆరర్, జగన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలి. ఎన్టీఆర్ పేరు మార్చి యావత్ తెలుగుజాతిని అవమానించారు. యూనివర్శిటికి ఎన్టీఆర్ పేరు కొనసాగించకపోతే జగన్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు.

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు

## జగన్ పిచ్చి ఆలోచనలు మానుకోవాలి



ఏపీలో సైకో ప్రభుత్వం నడుస్తోంది. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చి కొత్త రాద్ధాంతానికి తెరతీశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఎన్టీఆర్ వర్సిటీ నిధులు రూ.450 కోట్లు లాక్కున్నారు. జగన్ ఇప్పటికైనా పిచ్చి ఆలోచనలు మానుకోవాలి.

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము

## ఎన్టీఆర్ పేరు కొనసాగించాల్సిందే



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పును టీఎన్ఎస్ఎఫ్ ఖండిస్తోంది. అసలు హెల్త్ వర్సిటీకి వైఎస్సార్‌కు ఏంటి సంబంధం? హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాల్సిందే. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించాలనుకోవడం ప్రతీకార చర్యే.

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్

## విజయవాడ బగ్గుమంటుంది



ఎన్టీఆర్ వర్శిటీకి వైఎస్ఆర్ పేరు మార్చడం చాలా దారుణం. ఆధార్, రేషన్ కార్డుల్లో కూడా వైఎస్ఆర్ పేరు పెట్టే విధంగా జగన్ రెడ్డి తయారయ్యారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మారిస్తే విజయవాడ భగ్గు మంటుంది.

- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్

## జగన్ రెడ్డికి పోయేకాలం దాపురించింది



ఎన్టీఆర్‌వర్సిటీ పేరు మార్పుతో జగన్‌రెడ్డికి పోయేకాలం దాపురించింది. ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు పేరు మార్చి వైఎస్సార్కి జగన్ ఈ విధంగా నివాళులర్పిస్తున్నారా?

-టీడీపీ నేత నెట్టెం రఘురామ్

## పేరు మార్పుతో పార్టీ తుడిచిపెట్టుపోయే ప్రమాదం



ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి పేరు ఎందుకు మార్చాల్సి వచ్చింది? పథకాలకు మనం పెడుతున్న పేర్లు వింటేనే ప్రజలకు అసహ్యం వేస్తోంది. రాజశేఖర రెడ్డికి వాహన మిత్రకు సంబంధం ఏంటి? పేరుమార్పు నిర్ణయంతోపార్టీ తుడిరిపెటటుకుపోయే ప్రమాదం. పేరుమార్పు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కితీసుకోవాలి.

- వైసీపీ ఎంపీ రఘురామకృష్ణం రాజు

## ఎన్టీఆర్ను అవమానించడం కరెక్ట్ కాదు



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం దుర్మాగం. జిల్లాకు పేరు పెట్టి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగిస్తున్నారు. టీడీపీతో రాజకీయాలుంటే మీరు చూసుకోండి. ఎన్టీ ఆర్నుస బయటకు లాగి అవమానించడం కరెక్ట్ కాదు.

- బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్

### ఎన్టీఆర్ జోలికి వస్తే ప్రజలు ఇంటికి పంపుతారు




ఎన్టీఆర్ జోలికి వస్తే జగన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపుతారు. వర్సిటీ పేరు తొలగించి తన పతనాన్ని తానే ప్రారంభించుకున్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తే కడప జిల్లా పేరును తొలగించే ఆలోచన కలిగిస్తున్నారు.

- టీడీపీ ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, అంగర రామ్మోహన్ రావు

### రాజీనామా చేసిన యార్లగడ్డ



ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరు మార్చినందుకు నిరసన తెలుపుతూ అధికార భాషా సంఘం అధ్యక్ష పదవికి రాజీనామాచేస్తున్నాను. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చి వైఎస్సార్ పేరు పెట్టడం చాలా బాధగా ఉంది. ఎన్టీఆర్ పేరు తొలగించడం సరైన నిర్ణయం కాదు.

- యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

### నిర్ణయం మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు



ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు సరికాదు. పేరు మార్చడం అనైతిక, అనారోగ్య రాజకీయాలకు నిదర్శనం. తండ్రిపై ప్రేమ ఉంటే కొత్త సంస్థ స్థాపించి పేరు పెట్టుకోండి. ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలి. నిర్ణయం మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

- బీజేపీ ఎంపీ సుజనాచౌదరి

### ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని వ్యతిరేకించిన బీజేపీ



ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుతో ప్రజాగ్రహం తప్పదు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడమంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటకలపడమే.ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్ఆర్ పేరుఎలా పెడతారు?

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

### వర్సిటీ పేరు మార్చడం మంచి పద్ధతికాదు



ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ పేరు మార్చడం దుర్మార్గం. ఎప్పుడో నిర్మించిన వర్సిటీ పేరు మార్చడం మంచి పద్ధతా? కొత్తగా ఏర్పాటు చేసిన దానికి మీ తండ్రి పేరు పెట్టుకోండి.

- బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ

### విశాఖ కింగ్‌జార్జ్ ఆస్పత్రి పేరు మార్చవచ్చు కదా?



హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి పాలకులు ఏం సాధిస్తారు. ఎన్టీఆర్‌కు బదులు వైఎస్ఆర్ పెడితే వసతులు మెరుగవుతాయా? వసతుల కల్పన వదిలేసి పేర్లు మార్చడం అర్థంలేని చర్య. కొత్త వివాదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రభుత్వం ఈ పని చేసింది. విశాఖలోని కింగ్ జార్జ్ ఆస్పత్రి పేరు మార్చవచ్చు కదా? ఇంట్లో వాళ్ల పేర్లు ప్రజల ఆస్తులకు పెట్టడమేంటి? ప్రజల కోసం జీవితాలను ధారబోసిన మహనీయుల పేర్లు ఎందుకు పెట్టరు?

- జనసేన అధినేత పవన్ కల్యాణ్

### ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయం దురదృష్టకరం



ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు నిర్ణయం దురదృష్టకరం. ఇప్పటికే వైఎస్సార్ పేరు మీద చాలా ఉన్నాయి. కావాలంటే కొత్తవాటికి వైఎస్సార్ పేరు పెట్టుకోవచ్చు. ప్రస్తుత నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి.

- కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ అధ్యక్షులు తులసి రెడ్డి

### ఇది తుగ్లక్ చర్య



జగన్ కక్షపూరిత పాలన సాగిస్తున్నారు. 1986లో ఏర్పాటైన హెల్త్ వర్సిటీ పేరును మార్చాలనుకోవడం తుగ్లక్ చర్యే. సీఎం జగన్మోహన్‌కు చిత్తశుద్ధి ఉంటే వర్సిటీల్లో సిబ్బంది భర్తీ, వసతులపై దృష్టిపెట్టాలి. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడం సరికాదు.

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

### పేరు మార్చాలన్న దురాచనలో ఎవరూ చేయలేదు




హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం హేయం. ఈ చర్యను తెలంగాణ టీడీపీ ఖండిస్తోంది. 1986లో ఎన్టీఆర్ ఆలోచనల నుంచి ఆవిష్కరించింది హెల్త్ వర్సిటీ. 1998లో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా చంద్రబాబు తీర్చిదిద్దారు. ఇప్పటివరకు అనేక సీఎంలు మారినా ఆ పేరు మార్చాలనే దురాలోచన ఎవరూ చేయలేదు. ఈ దుస్సాహసానికి జగన్ తెగించడాన్ని గర్హిస్తున్నాం.

-టీడీపీ తెలంగాణ నేతలు బక్కని నర్సింహులు, రావుల చంద్రశేఖర్

## హెల్త్ వర్సిటీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేరు తొలగించడం దురదృష్టకరం

**టీడీపీ ఎమ్మెల్యే, యువరత్న నందమూరి బాలకృష్ణ**



హైదరాబాద్: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఆయన తనయుడు టీడీపీ ఎమ్మెల్యే, యువరత్న నందమూరి బాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. హెల్త్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడం దురదృష్టకరమన్నారు. ఎన్టీఆర్ పేరును తొలగించడం తెలుగు జాతిని అవమానించడమేనని పేర్కొన్నారు. హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని నందమూరి బాలకృష్ణ కోరారు.

# ఎన్టీఆర్‌కు రాజశేఖర్ రెడ్డికి పోలికేంటి?

**ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక**

**టీడీపీ ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు**

**అమరావతి:** ఆరేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఇబ్బడిముబ్బడిగా రాష్ట్రాన్ని దోచిన రాజశేఖర్ రెడ్డి పేరు, తన పేరు తప్ప మరొకరివి వినబడకూడదు, కనబడకూడదన్న ఆలోచనలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఉన్నారని టీడీపీ ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రామ్స్ కమిటీ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదట్లోనే ఎన్టీఆర్ పేరుతో ఉన్న అన్నక్యాంటీన్లు తొలగించారని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించాలని కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. విజయవాడకు ఎన్టీఆర్ పేరు పెట్టి, జిల్లా నడిబొడ్డున ఉన్న యూనివర్సిటీకి పేరు లేకుండా చేస్తారా? అని ప్రశ్నించారు. అసలు ఎన్టీఆర్‌కు..రాజశేఖర్ రెడ్డికి పోలికేంటి.? అని అడిగారు. ఎన్టీఆర్ పేరు పక్కన పేరు పెట్ట



డానికి కూడా రాజశేఖర్‌రెడ్డి అనర్హుడన్నారు. అవినీతి సొమ్ముతో ఊరికొక విగ్రహం పెట్టుకున్నారని, అయినా మీ పబ్లిసిటీ తగ్గదా అని ప్రశ్నించారు. పిచ్చి చూస్తే రేపోమాపో ఇంట్లో ఒకరికి నీ తండ్రి పేరుపెట్టాలన్న జీవో తెస్తారేమో ముఖ్యమంత్రి గారు అని ఎద్దేశా చేశారు. ఎవరో కట్టించిన వాటికి పేర్లు మార్చడం కాదు, చేతనైతే కొత్తగా నిర్మించి పేర్లు పెట్టుకోండని సలహా ఇచ్చారు. ఇంత నీచ రాజకీయాలు అవసరమా ముఖ్యమంత్రి? అని అడిగారు. రిబ్బన్ కటింగులు, రంగులేసుకున్నంత మాత్రాన మీరు చేసినట్లు అయిపోతాయా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కునే వైసీపీ నేతలు సిగ్గు పడాలని, ఎన్టీఆర్ పై గౌరవం ఉంటే జగన్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఏదో ఒక కుయుక్తి పన్నుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ పేరు జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని మద్దిపాటి వెంకటరాజు హెచ్చరించారు.

### జగన్ అవమానించింది ఎన్టీఆర్ ని కాదు...

# యావత్ తెలుగుజాతిని!

## ఎన్ఆర్ఐ యుఎస్ఎ కోఆర్డినేటర్ కోమటి జయరాం



యుఎస్ఏ: ఢిల్లీ స్థాయిలో ఏ గుర్తింపు లేకుండా మద్రాసీలుగా పిలువబడే తెలుగు ప్రజలను యావత్ ప్రపంచం గుర్తించే స్థాయికి గుర్తింపు తేవడంలో తెలుగు దేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చేసిన కృషి అనన్య సామాన్యమందని ఎన్ఆర్ఐ యుఎస్ఏ విభాగం కోఆర్డినేటర్ కోమటి జయరాం పేర్కొన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పుతో జగన్ అవమానించింది ఎన్టీఆర్ని కాదు... యావత్ తెలుగుజాతినని అన్నారు. తెలుగు వాడికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం, గుర్తింపు తెచ్చిన అన్న ఎన్టీఆర్ ను ఆయన సొంత జిల్లా (పూర్వపు కృష్ణా)లో తీవ్రంగా అవమానిస్తూ పేరుమార్చడం అత్యంత హేయమైన చర్య.

10 కోట్ల మంది తెలుగు ప్రజల్లో ప్రత్యేక అభిమానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. ఏపీ ముఖ్యమంత్రి జగన్ చేసిన పొరపాటు ఆయనకు రాజకీయంగా సమాధి కాబోతోంది. .సీఎం జగన్ వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ప్రతి తెలుగువాడు తిరగబడతాడు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ప్రభుత్వంపై నెల కొన్న వ్యతిరేకత పైకి కనిపించకపోవచ్చు. ఆ ప్రభావం ఎలా ఉంటుందో ఎన్నికల సమయంలో తెలుస్తుంది. జగన్ తన నిర్ణయం వెనక్కు తీసుకోకపోతే ముమ్ముందు జగన్ రాజకీయ పతనం తప్పదు. జగన్‌కు ఓటేసిన వారిలో లక్షల సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు ఉన్నారన్న విషయాన్ని ఆయన మరిచిపోయారు.

ఏపీలో ఎన్టీఆర్ నెలకొల్పిన తొలి వైద్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరు తొలగించడం చారిత్రక తప్పిదం. జగన్ తన తప్పు తెలుసుకుని వెంటనే ఎన్టీఆర్ పేరును పునరుద్దిస్తే మంచిది. లేదంటే తిరిగి ఎన్టీఆర్ పేరు ఆ యూనివర్సిటీకి పెట్టే వరకు తెలుగు ప్రజలు, తెలుగుదేశం పార్టీ కేడర్ పోరాటం చేస్తారు. ఈ విషయం జగన్ గ్రహిస్తే ఆయనకే మంచిదని కోమటి జయరాం పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు తెలుగుజాతికే అవమానం

### 24 ఏళ్ల తరువాత వర్సిటీ పేరు మార్పు తుగ్లక్ చర్య

### హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

### మాజీ ఎంపి కంభంపాటి రామమోహన రావు



హైదరాబాదు: ఏపీ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం హేయమైన చర్య అని, మరో తుగ్లక్ నిర్ణయం అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహన రావు బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. పిచ్చి ముదిరింది రోకలి తలకు చుట్టం ఓడన్నట్లుగా పాలకుల దుశ్చర్యలు ఉన్నాయన్నారు. చూడబోతే జేఎన్ టీ యూకి జవహర్ లాల్ నెహ్రూ, అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఎన్జీ రంగా, మహిళా విశ్వవిద్యాలయానికి పద్మావతి అమ్మవారి పేర్లు కూడా మార్చేట్లున్నారు.

తెలుగుజాతి శకపురుషుడు ఎన్టీఆర్ అని, కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాలకు ఆరాధ్యుడు, అజాతశత్రువని అటువటివారి పేరు మార్చాలని ఏ ముఖ్యమంత్రి చేయని దుస్సాహసానికి జగన్మోహన్‌రెడ్డి తెగించడం తెలుగుజాతికేతీరని అవమానంగా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య,ఆరోగ్యరంగంలో ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలకు నిదర్శనం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అన్నారు. వైద్యవిద్యా రంగాన్ని ఆధునీకరించి, అన్ని మెడికల్ కళాశాలలను ఒక గొడుగు కిందకు తేవాలన్న ఎన్టీఆర్ సత్సంకల్పానికి నిలువెత్తు సాక్ష్యం ఇదని తెలిపారు. ఆయన కృషిని చరితార్థం చేసేందుకే నారా చంద్రబాబునాయుడు హెల్త్‌యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరుపెట్టి గౌరవించినట్లు పేర్కొన్నారు.

ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పి 36ఏళ్లైందని,దానికి ఎన్టీఆర్ పేరుపెట్టి 24ఏళ్లైందని,అలాంటిది ఇప్పుడు కొత్తగాయూనివర్సిటీ పేరుమార్పునిర్ణయం గర్హనీయం, వైకాపా ప్రభుత్వ మరో తుగ్లక్‌చర్య అని మండిపడ్డారు. తక్షణమే పేరుమార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని కంభంపాటి రామమోహన్‌రావు డిమాండ్‌చేశారు.

## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

- వైఎస్ఆర్ హార్టికల్చర్ వర్సిటీ పేరును కొనసాగించిన టీడీపీ
- ఎన్టీఆర్ టీడీపీ సౌతాఫ్రికా అధ్యక్షులు పారా రామకృష్ణ



సౌతాఫ్రికా: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చాలనుకోవడం ఆంధ్ర రాష్ట్రానికే కాదు తెలుగు జాతికే అవమానకరమని ఎన్టీఆర్ టీడీపీ సౌతాఫ్రికా అధ్యక్షులు పారా రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థులకు ప్రత్యేక వర్సిటీ లేని సమయంలో వైద్య విద్యలో నాణ్యత పెంచి, పర్యవేక్షణ, నియంత్రణ సాధించేందుకు ఒక స్వయంప్రతిపత్తి గల ప్రత్యేక సంస్థ ఉండాలని యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరుతో యూనివర్సిటీని ప్రారంభించినట్లు వివరించారు. ఎన్టీఆర్ చొరవతో ఏర్పడిన యూనివర్సిటీ అయినందున ఆ తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు 1998 ఫిబ్రవరిలో హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టినట్లు తెలిపారు. ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఆ పేరు మార్చాలన్న ఆలోచన చేయలేదన్నారు. చివరకు రాజశేఖర్ రెడ్డి కూడా తన హయాంలో ఎప్పుడూ వర్సిటీ కార్యకలాపాల్లో వేలు పెట్టలేదని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పాతతరం ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు అప్పట్లో ఎన్టీఆర్‌కు అంత గౌరవం ఇచ్చారని తెలిపారు.

వైఎస్ మరణం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాలోని హార్టీకల్చర్ యూనివర్సిటీకి డా.వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీగా నామకరణం చేసిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఆ పేరునే కొనసాగించిందన్నారు. తాను పాలించిన ఐదేళ్ల కాలంలో ఎన్నడూ వైఎస్ పేరు తొలగించాలన్న ఆలోచన చంద్రబాబు చేయలేదన్నారు. ఎన్టీఆర్‌కు అభిమానులమని చెప్పుకుని రాజకీయ లబ్ధి పొందుతున్న కొడాలి నాని, వల్లభనేని వంశీ, లక్ష్మీపార్వతీ, తమ్మినేని సీతారాం వంటి వాళ్లకు ఇదో చెంప పెట్టని పేర్కొన్నారు.

## జాతీయం
## NATIONAL NEWS

# పీఎం కేర్స్ ఫండ్ ట్రస్టీగా రతన్ టాటా

## సలహా మండలి సభ్యురాలిగా సుధామూర్తి





న్యూఢిల్లీ: పీఎం కేర్స్ ఫండ్ కొత్త ట్రస్టీలుగా టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్, లోక్‌సభ మాజీ డిప్యూటీ స్పీకర్ కరియా ముండా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన పీఎం కేర్స్ ఫండ్ బోర్డు సమావేశంలో ట్రస్టీలు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన కొత్తగా నియమితులైన ట్రస్టీలను పీఎం-కేర్స్ ఫండ్‌లో అంతర్భాగం కావాలని ప్రధాని మోదీ స్వాగతం పలికారు. పీఎం కేర్స్ ఫండ్ సలహా మండలిలో ప్రముఖ వ్యక్తులను నామినేట్ చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా రాజీవ్ మెహ్రిషి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మాజీ చైర్‌పర్సన్ సుధా మూర్తి, టీచ్ ఫర్ ఇండియా సహ వ్యవస్థాపకుడు, ఇండికార్ప్స్, పిరమల్ ఫౌండేషన్ మాజీ సీఈవో ఆనంద్ షాలను సలహా మండలి సభ్యులుగా నియమించాలని నిర్ణయించారు. పీఎం-కేర్స్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ 4,345 మంది బాలలకు అండగా నిలివడం, ఇతర సహాయక కార్యక్రమాలపై ప్రదర్శించిన ప్రజంటేషన్‌ను సభ్యులు తిలకించారు.

అత్యవసర, విపత్కర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే విశాల దార్శనికత ఈ నిధికి ఉందని ప్రధాని మోదీ చెప్పారు. ఉపశమన చర్యల్లో సహాయ పడటం మాత్రమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తుందని పేర్కొన్నారు. కొత్త ట్రస్టీలు, సలహాదారుల భాగస్వామ్యంతో పీఎం కేర్స్ ఫండ్ పనితీరు విస్తరిస్తుందని తెలిపారు. ప్రజా జీవితంలో వారి అపార అనుభవం వివిధ ప్రజా అవసరాలకు బాగా ఉపయోగపడుతుందన్నారు. పీఎం కేర్స్ ఫండ్‌కు హృదయ పూర్వకంగా విరాళాలు అందించిన దేశ ప్రజలను ప్రధాని మోదీ ప్రశంసించారు.

### 65 కిలోల బంగారం
## డీఆర్ఐ స్వాధీనం



న్యూఢిల్లీ: దేశంలోని ముంబై, పాట్నా, ఢిల్లీ వంటి నగరాలలో తాజాగా 65.46 కిలీల బంగారాన్ని డైరక్టరేట్ ఆఫ్ రెవన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. బంగారం స్మగ్లింగ్‌పై డీఆర్ఐ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. దాంతో పలు నగరాల్లో జరుగుతున్న స్మగ్లింగ్ దాందాను అరికడుతోంది. విదేశాలకు చెందిన 394 గోల్డ్ బార్లను డీఆర్ఐ ఇటీవల ఇటీవల స్వాధీనం చేసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. వాటి విలువ సుమారు 33.40 కోట్లు ఉంటుందని అంచనా. ఈశాన్య రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో బంగారం అక్రమ రవాణా జరుగుతున్నట్లు పేర్కొంది.

# 27 నుంచి సుప్రీంకోర్టు విచారణలు ప్రత్యక్ష ప్రసారం

### తొలి అడుగు జస్టిస్ ఎన్వీ రమణదే

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో విచారణలు ఈ నెల 27 నుంచి ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూయూ లలిత్ నేతృత్వంలో మంగళవారం జరిగిన ఫుల్ కోర్ట్ కీలక సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు సుప్రీం కోర్టు సిబ్బంది కూడా సిద్ధమయ్యారు. కేసుల ప్రత్యక్ష ప్రసారంపై తొలుత రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫుల్ కోర్టు సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. సుప్రీంకోర్టును ప్రజలకు చేరువ చేసే క్రమంలో కీలక ముందడుగు గతంలోనే పడింది. వాస్తవానికి సుప్రీంకోర్టు ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు 2018లోనే అనుమతి లభించింది. రాజ్యాంగం, జాతీయ ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. అప్పట్లో రాజ్యాంగ ధర్మాసనం ముందుకు వచ్చే కొన్ని కేసుల ప్రత్యక్ష ప్రసారానికి సుప్రీం కోర్టు అంగీకారం తెలిపింది. సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేపట్టే ముఖ్యమైన కేసులను మొదట ప్రత్యక్షప్రసారం చేయవచ్చని అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ గతంలో సూచించారు. జస్టిస్ ఎన్వీ రమణ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించిన



తర్వాత ప్రత్యక్ష ప్రసారం చేసే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ విషయం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీ కూడా వేశారు. ఆ కమిటీ సానుకూల నివేదిక ఇచ్చింది. అయితే, అప్పట్లో ఇతర న్యాయమూర్తులు ప్రత్యక్ష ప్రసారానికి అంగీకరించలేదు. ఇలా ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తే తమపై ఒత్తిడి పెరుగుతుందని వారు వెనుకడుగు వేశారు. కనీసం తన పదవీ విరమణ ఒక్కరోజైనా లైవ్ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఎన్వీ రమణ అనుకున్నారు. సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ పదవీ విరమణ చేసిన రోజు ఆగస్టు 26న సుప్రీం కోర్టు చరిత్రలో కార్యకలాపాలు తొలిసారి ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి. జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ హిమా కోహ్లితో కూడిన త్రిసభ్య ధర్మాసనం కార్యకలాపాలను లైవ్‌లో చూపారు. ొాజకీయ పార్టీల ఉచిత హామీలు, కర్ణాటకలో ఇనుప గనుల మైనింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ వివాదాస్పద వ్యాఖ్యల కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారం చేశారు.




## ఫ్లాయిడ్ హత్యకేసులో మాజీ పోలీసు అధికారికి మూడేళ్ల జైలు

**మినోపోలిస్ (యుఎస్ఎ):** యుఎస్‌లో నల్ల జాతీయుడు జార్జ్ ఫ్లాయిడ్ హత్యకు సహకరించారన్న అభియోగంపై నేరాన్ని అంగీకరించిన మిన్నియాపాలిస్ మాజీ పోలీసు అధికారికి బుధవారం మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించారు. థామస్ లేన్ కొలరాడోలోని ఫెడరల్ జైలు నుండి హెన్నెపిన్ కౌంటీ డిస్ట్రిక్ట్ కోర్టులో తన సంక్షిప్త శిక్షా విచారణలో ఆయన వీడియో లింక్ ద్వారా కనిపించాడు. ఫెడరల్ ఆరోపణలపై ఫిబ్రవరిలో జ్యూరీ అతన్ని దోషిగా నిర్ధారించిన తర్వాత అతను ఇప్పటికే 2 1/2 సంవత్సరాల శిక్షను అనుభవిస్తున్నాడు. మిన్నియాపాలిస్ కిరాణా దుకాణం వెలుపల సిగరెట్లను కొనుగోలు చేయడానికి నకిలీ $ 20 నోట్‌ను ఉపయోగించినట్లు అనుమానించబడిన ఫ్లాయిడ్‌ను ఘోరంగా కిందపడేసి తొక్కి అరెస్టు చేసిన నలుగురు అధికారుల్లో థామస్ లేన్ ఒకరు.

లేన్ సహోద్యోగి డెరెక్ చౌవిన్ తెల్లగా ఉన్నాడు. చుట్టుపక్కలవారి సెల్‌ఫోన్ వీడియోలో చేతికి సంకెళ్లు వేసి, చనిపోతున్న ఫ్లాయిడ్ మెడపై తొమ్మిది నిమిషాలకు పైగా తొక్కిపట్టడం జరిగింది. ఈ వీడియో యునైటెడ్ స్టేట్స్‌లోని నగరాల్లో జాత్యహంకారం, పోలీసుల క్రూరత్వానికి వ్యతిరేకంగా రోజువారీ నిరసనలకు దారితీసింది. జ్యూరీ సెకండ్-డిగ్రీ హత్యకు చౌవిన్‌ను దోషిగా నిర్ధారించింది. అతనికి 22 1/2 సంవత్సరాల శిక్ష విధించబడింది. జూలైలో, ఫ్లాయిడ్ యొక్క పౌర హక్కులను ఉల్లంఘించినందుకు ఫెడరల్ ఆరోపణలపై చౌవిన్ ఏకకాలంలో 21 సంవత్సరాల జైలు శిక్షను అందుకున్నాడు. శ్వేతజాతీయుడైన లేన్ ఈ సంవత్సరం ప్రారంభంలో మిన్నెసోటా అటార్నీ జనరల్ కార్యాలయం ప్రాసిక్యూటర్లతో ఒక ఒప్పందాన్ని అంగీకరించింది. ప్రమేయం ఉన్న ఇతర అధికా రులు టౌ థావో, అలెగ్జాండర్ కుయెంగ్ కూడా ఫెడరల్ పౌర హక్కుల ఆరోపణలకు దోషులుగా నిర్ధారించబడ్డారు. అయితే ఫ్లాయిడ్ హత్యకు సహకరించిన, ప్రోత్సహించిన ఆరోపణలకు నేరాన్ని అంగీకరించకుండా హెన్నెపిన్ కౌంటీలో విచారణను ఎదుర్కొన్నారు. క్రూరమైన అరెస్టు సమయంలో లేన్, కుయెంగ్ ఫ్లాయిడ్ కాళ్లు, పిరుదులును పిన్ చేయడంలో సహకరించారు. అయితే స్పృహ తప్పి పడిపోయే ముందు ప్రాణాల కోసం అరిచిన ఫ్లాయిడ్‌ను బయటకు తీసుకురావ డానికి ప్రయత్నించి ప్రేక్షకులను పోలీసులు అడ్డుకున్నారు.



## హిజాబ్ పై ఇరాన్ మహిళా ఉద్యమకారులకు

# జోబైడెన్ మద్దతు

**ఐక్యరాజ్యసమితి:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బుధవారం ఇరాన్ మహిళలకు సంఘీభావం ప్రకటించారు. నైతికత పోలీసులు అరెస్టు చేసిన యువతి మరణంపై నెలకొన్న నిరసనల్లో ఎనిమిది మంది మరణించినట్లు యుఎస్ వర్గాలు తెలిపాయి. ఐక్యరాజ్య సమితిని ఉద్దేశించి బైడెన్ టెహ్రాన్‌తో అణు ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి తన మద్దతును పునరుద్ఘాటించేటప్పుడు నిరసనకారులకు బైడెన్ వందనం చేశారు.

"ఈ రోజు మేము ధైర్యవంతులైన పౌరులు, ఇరాన్ యొక్క ధైర్యవంతులైన మహిళలతో పాటు నిలబడతాము, వారు ప్రస్తుతం తమ ప్రాథమిక హక్కులను కాపాడుకోవడానికి పోరాడుతున్నారు" అని బైడెన్ జనరల్ అసెంబ్లీలో అన్నారు.

హిజాబ్ హెడ్‌స్కార్ఫ్‌ను "సక్రమంగా" ధరించలేదని ఆరోపిస్తూ నిర్బంధించబడిన 22 ఏళ్ల మహసా అమిని మరణాన్ని అధికారులు శుక్రవారం ప్రకటించినప్పటి నుండి ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రజల్లో ఆగ్రహం చెలరేగింది.

కొంతమంది మహిళా ప్రదర్శనకారులు తమ హిజాబ్‌లను ధిక్కరించి భోగి మంటల్లో కాల్చారు. జనాలను ఉత్సాహపరిచేందుకు వారి జుట్టును కత్తిరించుకున్నారు, ఈ వీడియో ఫుటేజీ సోషల్ మీడియాలో వ్యాపించింది.

టెహ్రాన్‌లోని నిరసనకారులకు విదేశాల్లో సంఘీభావ నిరసనలు చేపట్టారు. ముఖ్యంగా ఉత్తరఇరాన్‌లో బుధవారం వరుసగా ఐదవ రాత్రి నిరసనలు పెల్లుబికాయి. ఉర్మియా, సర్దాష్ట్‌తో సహా నగరాల్లో ఘర్షణలు చెలరేగాయి.

దక్షిణ ఇరాన్‌లో బుధవారం ప్రదర్శనకారులు జనరల్ భవనం వైపు ఉన్న ఒక భారీ చిత్రానికి నిప్పంటించారు.

ప్రదర్శనకారులు భద్రతా బలగాలపై రాళ్లు రువ్వారు. పోలీసు వాహనాలు మరియు చెత్త డబ్బాలను తగులబెట్టారు. మరియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారని అధికారిక ఐఆర్ఎన్ఎ వార్తా సంస్థ తెలిపింది.

## థ్యాంక్స్ చెప్పలేదని యువకుడ్ని కాల్చి చంపిన ఉన్మాది

బ్రూక్లిన్ (యుఎస్ఎ): బ్రూక్లిన్ స్మోక్ షాప్‌లో ఒక పొరుగితో వాగ్వాదానికి దిగిన 37 ఏళ్ల వ్యక్తి హత్యకు గురయ్యారు. పార్క్ స్లోప్‌లోని 4వ అవెన్యూలోని పార్క్ స్లోప్ కన్వీనియన్స్ వద్ద రాత్రి 10.20 గంటలకు ఈ సంఘటన జరిగిందని ఎబిసి వార్తా సంస్థ తెలిపింది. నిందితుడు థ్యాంక్స్ చెప్పలేదని కత్తితో హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యక్ష సాక్షి, ఉద్యోగి ఖరేఫ్ అల్బైది ఎబిసితో మాట్లాడుతూ "అతని కోసం తలుపు తెరిచినందుకు ధన్యవాదాలు అని చెప్పలేదని ఆగ్రహించి ఈ హత్య చేశాడు."అని తెలిపారు. 'తలుపు తెరిచినందుకు ధన్య వాదాలు' అని మీరు ఎందుకు చెప్పరు?" దానికి అనుమానితుడు ప్రశ్నించగా, హతుడు నా కోసం తలుపు తెరవమని నేను మీకు చెప్పలేదు" అని అనడంతో కొద్దిసేపు వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకొంది. అది భౌతికదాడులకు దారితీసింది. మాటమాటా పెరిగినపుడు హతుడు అనుమానితుడిని చేతనైతే నన్ను కత్తితో పొడిచి చంపాలని సవాల్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత అనుమానితుడు తన సైకిల్ నుండి కత్తిని తీసుకొచ్చి హతుడు కడుపు, మెడపై పొడిచి చంపాడు.

క్షతగాత్రుడిని న్యూయార్క్ ప్రెస్బిటేరియన్ బ్రూక్లిన్ మెథడిస్ట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ అతను చనిపోయినట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు ఎలాంటి అరెస్టులు జరగలేదు. ప్రత్యక్ష సాక్షి అల్బైది మాట్లాడుతూ నేను ఆ వ్యక్తిని కత్తిని దూరంగా వదిలేయాలని కోరాను, నిందితుడు నా మాట లెక్కచేయలేదు, నా ప్రయత్నం వృధా అయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

# మహనీయుని పేరు తొలగించడం దారుణం

● జగన్‌రెడ్డిపై మండిపడ్డ పరిటాల సునీత



**వెంకటాపురం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీగా మార్చడం ఏపీ ప్రభుత్వ అనైతిక, అనారోగ్య రాజకీయాలకు నిదర్శనమని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు తన తండ్రిపై అంత ప్రేముంటే ఏదైనా కొత్త సంస్థను స్థాపించి దానికి ఆయన పేరు పెట్టుకుంటే ఎవరూ తప్పు పట్టరని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున:పరిశీలించుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలుగు జాతి గర్వించదగ్గ నేత ఎన్టీఆర్ అని.. అలాంటి మహనీయుని పేరు మార్చి.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి వైఎస్ఆర్ పేరు ఎలా పెడతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు కొనసాగకపోతే జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు

● ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పీతల సుజాత



**అమరావతి:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి వైఎస్సార్ పేరు పెట్టడం దుర్మార్గమని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. ఎన్టీఆర్ పేరు మార్చి యావత్ తెలుగుజాతిని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్శిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోని జగన్‌రెడ్డి.. యూనివర్శిటీ నిధులు రూ.400 కోట్లు లాక్కున్నారని ఆమె ఆరోపించారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించకపోతే.. జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడం దుర్మార్గమని, యూనివర్శిటీకి తన తండ్రి పేరు పెట్టుకోవడానికి వైఎస్ఆర్ ఏమైనా పునాదులు వేశారా? లేక జగన్ రెడ్డి పూర్తి చేశారా అని ప్రశ్నించారు. వైసీపీ వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకే వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చాలని చూడటం దుర్మార్గం : పులివర్తినాని



**చిత్తూరు:** 1986లో హెల్త్ యూనివర్శిటీని ఎన్టీఆర్ స్థాపించగా 1998లో చంద్రబాబునాయుడు అందుకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అని పేరు పెట్టి గౌరవించారని ప్రస్తుతం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఎన్టీఆర్ పేరు తీసివేసి రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని చూడడం దుర్మార్గమని చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హార్టికల్చర్ యూనివర్సిటీకి రాజశేఖర్ రెడ్డి పేరు, అలాగే కడప జిల్లాకు కూడా వైఎస్ పేరు పెట్టారని టిడిపి ప్రభుత్వం ఆ పేర్లు మార్పు చేయలేదని వైసిపి ప్రభుత్వం ఇప్పుడు హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరు మార్చాలి అనుకోవడం మూర్ఖమైన చర్యగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ఒక పార్టీ ఆస్తి కాదని జగన్ రెడ్డి, వైకాపా నేతలు చెప్పి ఇప్పుడు పేరు మార్చి వైయస్ పేరు పెట్టడం అమానుషం కాదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమని వెంటనే ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుజాతికి ఇది దుర్దినం : రామ్మోహన్‌నాయుడు



**పాతపట్నం:** ఈ రోజు తెలుగుజాతికి దుర్దినమని టీడీపీ యువనేత శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్‌నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు మార్చడానికి ఎలా మనసు వచ్చింది? అని ఆయన ప్రశ్నించారు. పేరు మార్పు బిల్లును వెనక్కి తీసుకునే వరకూ పోరాడతామన్నారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైసీపీ నేతలే ఎన్టీఆర్ పేరు మార్పును ఒప్పుకోరని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఆరోగ్య వర్సిటీని ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తుచేశారు. పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్ పేరును మార్చడం సరికాదని సూచించారు.

# తెలుగుజాతికే తీరని అవమానం : జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట:** హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం తెలుగుజాతికే తీరని అవమానమని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పి 36ఏళ్ళు, దానికి ఎన్టీఆర్ పేరుపెట్టి 24ఏళ్లని, ఇప్పుడు కొత్తగా యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు జగ్గంపేటలో ఎన్టీఆర్‌కు పాలాభిషేకం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక జగన్‌రెడ్డి ప్రతి రోజు వివాదస్పదమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బందారు సత్యానారాయణమూర్తి, టీడీపీ యువనేత జ్యోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేరు మార్పుపై టీడీపీ శ్రేణుల ఆందోళన



తిరుపతిలో




తునిలో



విజయవాడ తూర్పులో



వినుకొండలో

## ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గం: ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడం చాలా దుర్మార్గమని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు మార్చడం సరైన చర్య కాదని, చరిత్ర క్షమించదన్నారు. ఇలాంటి చర్యలతో జగన్ మోహన్‌రెడ్డి ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఎన్టీఆర్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా పేరు మార్పు అనేది జరగలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగానికి ప్రత్యేక గుర్తింపు తేవాలన్న ఆలోచనలో భాగంగానే హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ నెలకొల్పారన్నారు. హెల్త్ యూనిర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపుపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం సిగ్గుమాలిన చర్య : చదలవాడ



నరసరావుపేట: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గమైన చర్యని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రతిష్టాత్మకంగా హెల్త్ యూనివర్సిటీని అన్న నందమూరి తారకరామారావు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. చరిత్ర తెలియని జగన్‌రెడ్డి నేడు యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమన్నారు. జగన్‌రెడ్డికి చేతనైతే నూతనంగా యూనివర్సిటీలు తీసుకొచ్చి వారికి ఇష్టమొచ్చిన పేర్లు పెట్టుకోవచ్చునన్నారు. 151 సీట్లు ఉన్నాయనే అహంకారం, అధికార మదంతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాలనుకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుతో జగన్ రెడ్డికి పోయే కాలం దాపురించిందన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్ర స్థాయిలో చేపడతామన్నారు.

## జగన్‌రెడ్డి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయి : మహమ్మద్ నసీర్



గుంటూరు: జగన్‌రెడ్డి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో కలిసి గుంటూరు బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1996లో ఏర్పాటు చేసిన వర్సిటీకి 1998లో ఎన్టీఆర్ యూనివర్సిటీగా మార్చారని వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో పలువురు రాజకీయ నాయకుల విగ్రహాలు అంబేద్కర్ వంటి మేధావుల విగ్రహాలను నెలకొల్పి పలు విద్యాసంస్థలకు వారి పేర్లను పెట్టారని అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిన్నా తెలుగు వారి మనోభావాలను కించపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం గుంటూరు తూర్పు నియోజకవర్గం ముఖ్య నాయకులు,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ అభ్యర్థులు, పార్లమెంటు నాయకులు, ప్రెసిడెంట్ సెక్రటరీలు, తెలుగు యువత నాయకులు, నగరం నాయకులు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ విభాగ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు జగన్‌రెడ్డి దుశ్చర్యకు నిదర్శనం



- గుంటూరులో ఆందోళన వ్యక్తం చేసిన కోవెలమూడి రవీంద్ర

గుంటూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చట్టాన్ని నిరసనగా బుధవారం లాడ్జి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాపించారని, 1998లో చంద్రబాబు నాయుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టి గౌరవించారని తెలిపారు. అలాంటిది నేడు జగన్ తన అధికార మదంతో ఆంధ్రుల అరాధ్యులు ఎన్టీఆర్ పేరును తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. తెలుగు వైభవప్రతీక ఎన్టీఆర్ లాంటి చారిత్రక పురుషుల్ని అవమానపరచటం ద్వారా జగన్ రెడ్డి చరిత్రహీనుడుగా మిగిలిపోతారని అన్నారు. జగన్ రెడ్డి తన దోపిడీ అరాచకాల్ని, మోసాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రాంతీయ, కుల చిచ్చు కుట్రలు చేస్తున్నారని, జగన్ రెడ్డి ఈ దుశ్చర్యను అన్ని ప్రతిపక్ష పార్టీలు, తెలుగువారు అందరూ ఖండించాలన్నారు. జగన్‌రెడ్డి తన తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక

- ఎన్టీఆర్ పేరును కదిలించడమంటే మీ మరణశాసనం మీరు రాసుకున్నట్లే
- ప్రతీ ఇంట్లో పుట్టబోయే బిడ్డకు కూడా తన తండ్రి పేరే పెట్టాలన్న జీవో తెస్తారేమో
- జగన్‌రెడ్డిపై మండిపడ్డ మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా: ఆరేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఇబ్బడిముబ్బడిగా రాష్ట్రాన్ని దోచిన మహామేత రాజశేఖర్‌రెడ్డి పేరు, తన పేరు తప్ప మరొకరివి వినబడకూడదు.. కనబడకూడదన్న ఆలోచనలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని, కాబట్టే ఎన్టీఆర్ పేరుతో ఉన్న అన్నక్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించారని =, ఇప్పుడు మళ్లీ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించాలని కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, విజయవాడకు ఎన్టీఆర్ పేరు పెట్టి, జిల్లా నడిబొడ్డున ఉన్న యూనివర్సిటీకి పేరు లేకుండా చేస్తారా? అని ప్రశ్నించారు. అసలు ఎన్టీఆర్‌కు.. రాజశేఖర్ రెడ్డికి పోలికేంటి.? ఎన్టీఆర్ పేరు పక్కన రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడానికి కూడా మీ తండ్రి అనర్హుడే అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జగన్‌రెడ్డి పిచ్చి చూస్తే రేపోమాపో రాష్ట్రంలోని ఏ ఇంట్లో పుట్టిన బిడ్డకు కూడా వైఎస్ పేరు పెట్టేలా జీవో తెస్తారేమో అంటూ ఎద్దేవా చేశారు. ఎవరో కట్టించిన వాటికి పేర్లు మార్చడం కాదు, చేతనైతే కొత్తగా నిర్మించి పేర్లు పెట్టుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నీచ రాజకీయాలు అవసరమా ముఖ్యమంత్రి? రిబ్బన్ కటింగులు, రంగులేసుకున్నంత మాత్రాన మీరు చేసినట్లు అయిపోతాయా..? ఎన్టీఆర్ పేరు చెప్పుకుని ఓట్లు అడుక్కునే వైసీపీ నేతలు సిగ్గు పడాలని రఘునాథ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్పు తేలేక పేర్ల మార్పు తెస్తున్నారు

● విశాఖలో టీడీపీ నేతల ఆందోళన



**విశాఖ:** పాలనలో మార్పు తేలేక సీఎం జగన్ పేర్ల మార్పు తెస్తున్నారని టీడీపీ సీనియర్ నేత పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి సెవెన్‌హిల్స్ జంక్షన్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు పేరు మార్చి ఎన్టీఆర్ పేరు లేకుండా చేశారన్నారు. ఇప్పుడు హెల్త్ యూనివర్సిటీ తీసుకు వచ్చిన ఎన్టీఆర్ పేరు తొలగించాలనుకోవటం ప్రతీకార చర్యేనన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక చరిత్ర అని, ఆ పేరు తెలుగు వారు ఉన్నంత కాలం ఉంటుందన్నారు. జగన్ చెరిపేస్తే చెరిగేది కాదని, ఎన్టీఆర్ నిత్య చైతన్యమన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, విశాఖపట్నం ఉత్తర సమన్వయ కర్త చిక్కాల విజయబాబు, రాష్ట్రపార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ, పుచ్చ విజయ్ కుమార్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం.వి ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కార్పొరేటర్ గొలగాని వీరరావ్ బుజ్జి, జిల్లా పార్టీ నాయకులు విల్లూరి చక్రవర్తి, దాసన సత్యనారాయణ, ఎల్లపు శ్రీనివాసరావు, కోనేటి సురేష్, నడిగట్ల శంకర్రావు, కోట నరేష్, ఈతలపాక సుజాత, బొద్దేపల్లి లలిత, ఎస్ రత్న కాంతు, మహమ్మద్ గౌస్, కాశీ ప్రసాద్, అబ్దుల్ అనీఫ్, బంటుబిల్లి సూర్యనారాయణ, ముక్త రాజారావు, పి.ఎల్ శివ ప్రసాద్, వాసుపల్లి రామ్ కుమార్, ఊరుకుటి పైడ్రాజు, ఏలియాస్, కీర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గం : దేవినేని ఉమా

● రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు... అరెస్టు చేసిన పోలీసులు



**మైలవరం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు విజయవాడ రూరల్‌లో గొల్లపూడిలోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న శ్రేణుల్ని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు పిచ్చి బాగా ముదిరిందన్నారు. అధికార మదం తలకు ఎక్కి పేర్లు మార్పు చేస్తున్నారని మండిపడ్డారు. బుద్ధి, జ్ఞానం లేకుండా వైసీపీ ఎమ్మెల్యేలు ఎలా ఆమోదించారని ఆయన ప్రశ్నించారు. ఎన్టీఆర్ అభిమానులమని చెప్పుకునే వైసీపీ నేతల చర్య సిగ్గుచేటన్నారు. జగన్ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరకు వచ్చింది.. అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగింపుపై ప్రతి తెలుగువాడు తిరగబడాలని, ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు పోరాటం చేయాలని ఉమా కోరారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ యూనివర్సిటీ వద్ద టీడీపీ నేతల ఆందోళన



**విజయవాడ:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. వర్సిటీకి పేరు మార్పును నిరసిస్తూ బుధవారం వర్సిటీ వద్ద టీడీపీ నేతలు ఎన్టీఆర్ అభిమానులు ఆందోళనకు దిగారు. యూనివర్సిటీ ఆర్చ్ ఎక్కి తెలుగుదేశం శ్రేణులు టీడీపీ జెండా పాతారు. గోడ దూకి లోపలికి వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. హెల్త్ యూనివర్సిటీ నేషనల్ హైవే వద్ద రోడ్డు మధ్యలో టీడీపీ నేతలు పడుకుని నిరసన చేపట్టారు. ఎన్టీఆర్ పేరు తొలిగిస్తే బెజవాడ రక్తచరిత్రగా మారుతుందని హెచ్చరించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. మహిళలు అని కూడా చూడకుండా వారిని అమానుషంగా ఈడ్చుకుంటూ తీసుకెళ్లారు. దీనిపై టీడీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని టీడీపీ శ్రేణులు ఆరోపించారు. పేరు మార్పు నిర్ణయాన్ని తప్పుబడుతూ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామ్, భాగం సాయి ప్రసాద్, ముమ్మనేని ప్రసాద్, పరుచూరి ప్రసాద్‌లు నిరసన వ్యక్తం చేశారు. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గేటు బయట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న టీడీపీ నేతల్ని పోలీసులు అరెస్టు చేసి స్థానిక స్టేషన్‌కు తరలించారు.

# 25 ఏళ్లుగా కొనసాగుతున్న పేరును తొలగించడం దారుణం

● ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించిన గౌరు వెంకటరెడ్డి, చరితారెడ్డిలు



**నందికొట్కూరు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై టీడీపీ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గ కోఆర్డినేటర్ గౌరు వెంకటరెడ్డి, పాణ్యం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గౌరు చరితారెడ్డిలు మాట్లాడుతూ... సీఎం జగన్ తుగ్లక్ చర్యలు తీసుకుంటున్నారని, వాటిని అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడం జగన్ నిరంకుశత్వానికి పరాకాష్ట అన్నారు. 25 ఏళ్లుగా కొనసాగుతున్న పేరును... ఇప్పుడు ఎందుకు మార్చాల్సివస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడాని ఖండించిన వారు పేరు తొలిగించడాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని వారు వ్యాఖ్యానించారు.

# కొత్తవి కట్టి మీ ఇష్టమొచ్చిన పేర్లు పెట్టుకోండి :శావల దేవదత్



**తిరువూరు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాలనుకోవటం తప్పని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మారినప్పుడల్లా పేర్లు మార్చాలనుకోవటం సరికాదన్నారు. దమ్ముంటే ఇంకొక నాలుగు కట్టి మీకు ఇష్టం వచ్చిన పేర్లు పెట్టుకోవాలని... ఎప్పుడో పెట్టినదానికి ఇప్పుడు పేరు మార్చాలనుకోవటం చేతకానితనమని మండిపడ్డారు. ఈ మేరకు తిరువూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ తెలుగుజాతి గౌరవమని అటువంటి వ్యక్తి పేరుతో నడుస్తున్న యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమన్నారు. పేర్లు మారిస్తే ఏమొస్తుంది ముఖ్యమంత్రి, పని విధానంలో మార్పులు తీసుకు రండి అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పిచ్చి పరాకాష్టకు చేరిందని, పేర్లు మార్చటం సిగ్గు చేటున్నారు. ఈ కార్యక్రమంలో బి.సి సీనియర్ నాయకులు కందిమళ్ళ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్పు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి : అమర్నాథ్‌రెడ్డి



పలమనేరు: ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఆలోచనకు వాస్తవరూపమే హెల్త్ వర్సిటీ అని మార్పు నిర్ణయాన్ని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీతో వైఎస్‌కు ఏం సంబంధం?




- యలమంచిలి టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడా నాగేశ్వరరావు మండిపాటు

యలమంచిలి: 1986లో ప్రారంభమైన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు జగన్ ప్రభుత్వ దివాళాకోరుతనమని, టీడీపీ దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తుందని యలమంచిలి టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రగడా నాగేశ్వరరావు మండిపడ్డారు. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఆయన మరణానంతరం 1998లో మా ప్రభుత్వంలో ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టాము. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని నీ తండ్రి వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రీ ఆలోచన చెయలేదు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితమన్నారు. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని ఈ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చుతుందన్నారు. వర్సిటీకి చెందిన రూ.450 కోట్ల నిధులు సైతం బలవంతంగా కాజేసిన ఈ ప్రభుత్వం ఏ హక్కుతో పేరు మార్చుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం పిచ్చి ఆలోచనలు మానుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## టీడీపీలో ఎప్పటికీ బీసీలకు సముచిత స్థానం ఉంటుంది



మంగళగిరి: టీడీపీలో ఎప్పటికీ బీసీలకు సముచిత స్థానం ఉంటుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బలహీన వర్గాల అభివృద్ధిని సంక్షేమాన్ని కోరుకునేది తెలుగుదేశం పార్టీనేనని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు సముచిత ప్రాధాన్యత కల్పించిందన్నారు. బీసీల ప్రయోజనాలను, అభివృద్ధి, సంక్షేమాలను కాపాడేది టిడిపి అని అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధిగా నియమితులైన కేతా శ్రీను పార్టీ బాధ్యతలను స్వీకరించడానికి మంగళగిరి పార్టీ కార్యాలయానికి, పార్టీ కార్యకర్తలు, నేతలతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీకి సత్యానందరావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ మరియు రావులపాలెం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా ప్రజల ముక్కు పిండుతున్న జగన్‌రెడ్డి

- వినుకొండలో జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




వినుకొండ: మూడేళ్లుగా ప్రజల ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పేర్కొన్నారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి రూ.159 కోట్లు నిధులు తెస్తే అవి పక్కన పెట్టి అనధికారికంగా చెరువు కట్టలు వెడల్పు చేసి శాశ్వత తాగునీటి పథకానికి మంగళం పాడారని మండిపడ్డారు. వినుకొండ పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. 18,21,25 వార్డులలో పర్యటించి ప్రజావ్యతిరేక పాలనను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మూడేళ్ళలో పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అంటూనే వందలో ఒకరికి సంక్షేమ పథకాలు ఇస్తూ అది గ్యాస్,నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల నుంచే లాగేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ గుదిబండగా మారకుండా ఉండాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండలాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు తుగ్లక్ చర్య : కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు తుగ్లక్ చర్య అని అభివర్ణించారు. అసలు వైఎస్‌కి, హెల్త్ యూనివర్సిటీకి సంబంధం ఏంటి? హెల్త్ యూనివర్సిటీ నెలకొల్పింది, అభివృద్ధి చేసింది ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరు మార్చి జగన్‌రెడ్డి చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని శ్రీధర్ మండిపడ్డారు.

## వర్సిటీ పేరు తొలిగింపు దారుణం : గుండ లక్ష్మీదేవి ఆగ్రహం



శ్రీకాకుళం: ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుండ లక్ష్మీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవ వనరుల అభివృద్ధి విషయంలో ముఖ్యమైన విద్య,ఆరోగ్యంలో ప్రత్యేకమైన శ్రద్ధవహించి అందులో భాగంగానే హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అటువంటి వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే మరో అభివృద్ధి కార్యక్రమానికి ఆయన తండ్రి పేరు పెట్టుకోవచ్చునని, అలా కాకుండా తెలుగువారి మనోభాలు దెబ్బతినేలా వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



రేపల్లె: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి, వైయస్సార్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని చెరుకుపల్లి మండలం, నడింపల్లిలోని టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.

# జగన్‌రెడ్డి బాదుడుకు సామాన్యులు బలి

● డోన్ పట్టణంలో టీడీపీ నేతల బాదుడే బాదుడు



డోన్: జగన్‌రెడ్డి బాదుడుకు రాష్ట్రంలోని సామాన్యులు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజలపై అనేక భారాలు మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని 6 వార్డులో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ మురళి కృష్ణ గౌడ్, టీడీపీ యువ నాయకులు మన్నె గౌతమ్ కుమార్‌రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి విజయ్ బట్టు, తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ సమన్వయ కర్త మల్లికార్జున, మెటా మద్దయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బీసీసెల్ నీలం ప్రభాకర్, కొచ్చేరువు రామాంజనేయులు, ఓం ప్రకాష్, అజీజ్, ఐటీడీపీ అధ్యక్షులు హుస్సేన్ పీరా, తెలుగు యువత కేబుల్ కిరణ్, టైలర్ చంద్ర, వెంకటేష్ చౌదరి, పెద్ద కాంతు, సర్దార్ భాష, ఉడుములపాడు నాగేంద్ర, టైలర్ గోవిందరెడ్డి, ఎల్ఐసి శ్రీరాములు, లారీల భాష, జయరాముడు, శ్రీ సంత లక్ష్మి కాంత్ రెడ్డి, ఉమెన్, రాజుగౌడ్, సతీష్, మురళి, వంశీ, టైలర్ కాజా, మయూరి గౌడ్, కేడీ ప్రభాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై కడపలో ఆందోళనలు

● ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన శ్రేణులు



కడప: వర్సిటీ పేరు మార్పుపై కడపలో ఆందోళనలు మిన్నంటాయి నగరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు తీసి వైఎస్ఆర్ పేరు పెట్టడం దుర్మార్గపు చర్య అని ఆక్షేపించారు. ఎన్టీఆర్ పేరు తొలగింపుతో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కడప పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గద్ద గుర్రప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గన్నేపాటి మల్లేశ్, నగర అధ్యక్షులు శివకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రహీనుడుగా మిగలనున్న జగన్‌రెడ్డి

● ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డ టీడీపీ నేతలు



విజయవాడ: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడం దౌర్భాగ్యమని విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మండిపడ్డారు. జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు తొలగించడం దుర్మార్గమని, ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్‌రెడ్డి చరిత్ర హీనుడుగా మారిపోతాడనని పేర్కొన్నారు. వర్సిటీకి యథావిధిగా ఎన్టీఆర్ పేరు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాద్, కన్నెబోయిన రామలక్ష్మి, కానూరి కిషోర్, షేక్ సత్తార్, దుగ్గిరాల మహేష్, గొట్టె నాగరాజు, పేరం సైదేశ్వర రావు, కర్ల జోజి, ఎనికె గోపి, గుంజ నరసయ్య, పితాని శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి : గొల్లపల్లి

● రాజోలులో తెలుగుయువత ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



రాజోలు: నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అనంతరం నిరుద్యోగులను నిండా ముంచేశారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. ఉద్యోగాలు కల్పించమని అడిగిన నిరుద్యోగులపై జగన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టి ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. నాడు టీడీపీ హయాంలో విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చి వేల మందికి ఉపాధి కల్పించి చంద్రబాబు చరిత్ర సృష్టించారని, నేడు నిరుద్యోగుల జగన్‌రెడ్డి కుచ్చుటోపి పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా రాలేదని నాడు టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెట్టుబడుల్ని సైతం జగన్‌రెడ్డి తరిమేశారని గొల్లపల్లి సూర్యారావు మండిపడ్డారు. ఇకనైనా జగన్‌రెడ్డి తన తప్పు తెలుసుకుని వెంటనే పూర్తిస్థాయిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిట్టూరి సంతోష్, రాజోలు మండల తెలుగు యువత అధ్యక్షులు నాగిరెడ్డి గోపి, సూరిమేను శివప్రసాద్, కాంగ్రెగుల మణిబాబు, ఎంపీపీ కేతా శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, చాగంటిస్వామి, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, పిల్లి శ్రీరామ్మూర్తి, గుద్దటి చిట్టబ్బాయ్, సాగి సుబ్బరాజు, గుబ్బల విక్రమ్, కడలి వెంకట రమణారావు, గుబ్బల కుమార్, నార్కెడమిల్లి విష్ణు, ఒగ్గు నాని, బొక్కా వృధ్వి, చెల్లుబోయిన రవి, కడలి శ్రీనివాస్, మాదన అంకరాజు, కట్టా భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# వికృత చేష్టలు మానుకో జగన్‌రెడ్డి

● కళ్యాణదుర్గంలో టీడీపీ నేతల ఆందోళన




కళ్యాణదుర్గం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును మార్చటం పట్ల కళ్యాణదుర్గం తెదేపా శ్రేణులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తూ ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ 1996లో ఏర్పాటు చేసిన హెల్త్ వర్సిటీకి 1998లో ఎన్టీఆర్ యూనివర్సిటీగా పేరు మార్చారని వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో పలువురు రాజకీయ నాయకుల విగ్రహాలు అంబేద్కర్ వంటి మేధావుల విగ్రహాలను నెలకొల్పి పలు విద్యాసంస్థలకు వారి పేర్లను పెట్టారని, అయితే జగన్మోహన్‌రెడ్డి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ తెలుగు వారి మనోభావాలను కించపరుస్తున్నారన్నారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు ఒక పార్టీకి చెందిన వాడు కాదని తెలుగు వారందరి వాడని అదే పార్టీకి చెందిన వారు చెప్పిన వినకుండా పేరు మార్చడం దుర్మార్గమని ఉమామహేశ్వరనాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవంపై జగన్‌రెడ్డి దెబ్బ

● ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై రెడ్యం సోదరుల మండిపాటు



ఖాజీపేట: నాడు టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అభిమానుల ఓట్లు దండుకునేందుకు, కొల్లగొట్టేందుకు జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడతామని చెప్పి, ఎన్టీఆర్ అభిమానులను మభ్యపెట్టేందుకు ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టి వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్పు చేసి.. వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చాలని తీర్మానించడం సిగ్గుచేటని, ఇది యావత్ ఎన్టీఆర్ అభిమానుల అందరినీ కించపరచడ మేనని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించి, వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ గా పేరు మార్చడాన్ని నిరసిస్తూ, తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్, మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, తెదేపా శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని మోకాళ్ళపై మోకరిల్లి, సాష్టాంగ పడి నమస్కరిస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడంపై గుంతకల్లులో టీడీపీ నేతల ఆందోళన



గుంతకల్లు: వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించి రాజశేఖర్ రెడ్డి పేరు నియమిస్తూ, అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని గుంతకల్లు టీడీపీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.

## మదనపల్లిలో ఎన్టీఆర్ అభిమానుల ఆందోళన



మదనపల్లి: మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి నందు నందమూరి తారక రామారావు హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగింపును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పిలుపు మేరకు మండల నాయకులు నిరసన చేపట్టారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రతిష్ఠాత్మకంగా హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారని అటువంటి వర్సిటీకి వైఎస్ఆర్ పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుర్ర వెంకటరమణ, మునిరత్నం, విజయ్, గోపి, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్కలిలో ఎన్టీఆర్ అభిమానుల నిరసన



టెక్కలి: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి రాజశేఖర్‌రెడ్డి హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం నీచమైన చర్య అని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఎన్టీఆర్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు.

## జగన్‌రెడ్డి దుశ్చర్యలు పరాకాష్టకు చేరాయి



మచిలీపట్నం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుకు బదులుగా వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ పేరు పెట్టడం గురించి శాసనసభలో యూనివర్సిటీ యాక్ట్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి నిరసనగా మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగువారి ఆత్మగౌరాన్ని, తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్.టి.రామారావు అలాంటి వ్యక్తి పేరుకు బదులుగా విజయవాడలోని ఆరోగ్య యూనివర్సిటీకి వైయస్సార్ పేరు ప్రతిపదించడం రాత్రికి రాత్రి ఆన్లైన్ ద్వారా క్యాబినెట్ ఆమోదించటం దుర్మార్గమని, సవరణ బిల్లును శాసనసభలో సవరణ బిల్లు ప్రవేశపెట్టడం వారి దుశ్చర్యకు ఇదొక నిదర్శనమన్నారు. వైద్య విద్యార్థులకు అప్పట్లో ఏపీలో ప్రత్యేక యూనివర్సిటీ లేదని, ప్రస్తుతం ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ, ఎస్వీ యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీలే వైద్య విద్యార్థులకు గుర్తింపు ఇచ్చేవేనన్నారు. అలాటి యూనివర్సిటీ పేరు మార్చడం తగదన్నారు.

## ఎన్టీఆర్ పేరును తొలగించడం నీచమైన చర్య



సింగనమల: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి రాజశేఖర్‌రెడ్డి హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం నీచమైన చర్య అని అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం నాయకులు త్రీవంగా ఖండించారు. అధికారంలోకి రావడానికి కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడతానని వాగ్దానం చేసి పేరుకే ఎన్టీఆర్ జిల్లాగా ప్రకటించి ఆయన పేరు మీదున్న హెల్త్ యూనివర్సిటీని పేరు తొలగించడం నీచమైనచర్య శ్రేణులు మండిపడ్డాయి.

## నీచరాజకీయం కోసం ఎన్టీఆర్‌ను వాడుకుంటారా?



సత్తెనపల్లి: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ జగన్, విడదల రజనీ దిష్టి బొమ్మలను టీడీపీ శ్రేణులు తగలబెట్టారు. ఎన్టీఆర్ పేరు తొలగించడం జగన్ నీచ రాజకీయానికి పరాకాష్ట అని సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. 36 సంవత్సారాల క్రితం అన్న యన్టీఆర్ కట్టించిన యూనివర్సిటీ, ఆయన చనిపోయిన తరువాత 26 ఏళ్ల క్రితం చంద్రబాబు పెట్టిన ఎన్టీఆర్ పేరు మార్చడం సిగ్గు చేటని టీడీపీ నాయకులు మండిపడ్డారు. జగన్ రెడ్డి నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని కొత్త ప్రాజెక్టులు కట్టటం చేత కాక గతంలో ఎప్పుడో 36 సంవత్సరాలక్రితం ప్రజా బంధువు, మహానుభావుడు యన్టీఆర్ కట్టించిన యూనివర్సిటీకి పేరు మార్చటం, అన్న యన్.టి.ఆర్‌కు పుట్టిన బిడ్డకు జగన్‌రెడ్డి పేరు పెట్టినట్టు ఉందని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలి



శ్రీకాకుళం: తెలుగు జాతి కీర్తి ఖ్యాతి ఎన్టీఆర్ పేరుతో ఉన్న యూనివర్సిటీ పేరును మార్చడం దారుణమని శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు.

# వర్సిటీ పేరు మార్పుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు



## కేశినేని భవన్ వద్ద ఎన్టీఆర్‌కు పాలాభిషేకం

**విజయవాడ:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడానికి ప్రయత్నిస్తున్న వైసీపీ ప్రభుత్వం దుర్మార్గాన్ని నిరసిస్తూ విజయవాడలోని ఎంపి కేశినేని నాని కార్యాలయంలో కేశినేని భవన్ వద్ద టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం, నందిగామ, తిరువూరు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**వేమూరు:** ఎన్టీఆర్ వైద్య విశ్వావిద్యాలయం పేరు మార్చుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ నియోజకవర్గంలోని అమర్తలూరు మండలంలోని మోపర్రు, తురిమెల్ల, కూచిపూడి, ముల్పూరు గ్రామాలలోని టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి నివాళులర్పించారు.







## జగన్‌రెడ్డిది దుర్మార్గపు చర్య: వేగేశన నరేంద్రవర్మ

వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారుస్తూ వైయస్సార్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రేణుల నిరసన



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును ఖండిస్తూ గుడివాడలో టిడిపి శ్రేణుల ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగన్‌రెడ్డి తుగ్లక్ నిర్ణయాల్ని ఇకనైనా మానుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం



**కురుపాం:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గం గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరును మార్చడం హేయమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు బీసీ విభాగం ఉపాధ్యక్షులు అంబటి రాంబాబు ఎంపీటీసీ సభ్యులు యామల శ్రీనివాసరావు గొర్లి కిషోర్ మార్కొండ ఫకీర్ నాయుడు మరియు మార్కండే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కర్నూలు టీడీపీ శ్రేణులు

**కర్నూలు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని దేవనకొండ మండలం టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసలు వైఎస్‌కి, హెల్త్ యూనివర్సిటీకి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఈ చర్యలతో జగన్‌రెడ్డి శాశ్వతంగా చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, సీనియర్ నాయకులు మలకన్న, రంగన్న, మలయ్య, బండ్లయ్య, రామారావు నాయుడు, సర్పంచులు వేలంకూర్ భాస్కర్, నాగరాజ్ గౌడ్, ఎంపీటీసీ తిమప్ప, టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, రాజశేఖర్ గౌడ్, పొట్లపాడు వెంకటేష్, రంగన్న,లక్ష్మన్న,సురేంద్ర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ పేరు తొలగించడం సిగ్గుచేటు



**గూడూరు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమని నియోజకవర్గ టీడీపీ నేతలు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ గూడూరు పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసరావు అధ్యక్షతన శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం: బుద్దా నాగజగదీశ్వరరావు

**అనకాపల్లి:** విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని అనకాపల్లిలో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుద్దా నాగజదీశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం నాగజదీశ్వరరావు మాట్లాడుతూ... దేశ దేశాల్లోనే తెలుగు వారందరూ ఎన్టీఆర్ శతదినోత్సవ ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మహనీయుడ్ని అవమానపరుస్తూ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం. 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించి వైద్య విభాగానికి విప్లవాత్మకమైన నాంది పలికారని, అటువంటిది ఇన్నాళ్లకు ఎన్టీఆర్ పేరు మార్చడం దారుణమన్నారు.



# వర్సిటీ పేరు మార్పుపై నిరసనల హోరు

## ఎన్టీఆర్‌ను అవమానపరచమంటే తెలుగు జాతిని అవమానపరచడమే



**పీలేరు:** ఎన్టీఆర్‌ను అవమానపరచడమంటే తెలుగు జాతిని అవమాన పరచడమేనని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నేతలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పీలేరు మండల పార్టీ అధ్యక్షులు వారాణాసి శ్రీకాంత్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్ ఆదేశాలు మేరకు టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరును వారు తప్పుబట్టారు.

## రాయచోటిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



నేడు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మొదటగా 1986 ఎన్టీఆర్ యూనివర్సిటీని స్థాపించారని, 1998లో చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పేరు పెట్టి గౌరవించారన్నారు. అయితే జగన్‌రెడ్డి హెల్త్ యూనివర్సిటీ నిధులను 400 కోట్ల రూపాయలు దారి మళ్ళించారని విమర్శించారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు సిగ్గుచేటు



**మదనపల్లి:** హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రతిష్టాత్మకంగా హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగింపుపై ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు.

## పేరు మార్పు నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలి : భూపేష్‌రెడ్డి

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేవలం కుట్ర పూరిత ధోరణిలో ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు మార్చిందని, ప్రభుత్వానికి ఎన్టీఆర్‌పై ఏమాత్రం గౌరవం ఉన్నా పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు.



## ఎన్టీఆర్ పేరు మార్పు చేయడం దారుణం



**శృంగవరపుకోట:** శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును ఖండిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కోళ్ల లలిత డిమాండ్ చేశారు.

## కాకుమానులో ఎన్టీఆర్ అభిమానుల ఆందోళన



**ప్రత్తిపాడు:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును ఖండిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తొలగించిన ఎన్టీఆర్ పేరు తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టిన్ బాబు, మాజీ సంగం డైరీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాంగోపాల్‌రావు, కాకుమాను గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, బోడపాటి ప్రసాద్, శంకర్ రావు, ఆదిశేషు, ఇనగంటి చంద్రయ్య, ఊట్ల సుబ్బారావు, సింగయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నిర్మించిన యూనివర్సిటీకి నీ తండ్రి పేరు ఎలా పెడుతావు? జగన్‌రెడ్డి : బి.వి జయనాగేశ్వరరెడ్డి



**ఎమ్మిగనూరు:** ఎన్టీఆర్ నిర్మించిన విశ్వవిద్యాలయానికి నీ తండ్రి పేరు ఎలా పెట్టుకుంటావు జగన్ రెడ్డి? అని నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వరరెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రులు ఆరాధ్య దైవంగా భావించే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు పేరును తొలగించాలి అనే ఆలోచనే నీ అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. 1986లో ఏర్పాటైన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి నీ తండ్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు ఎలా పెట్టుకుంటారు అని జగన్‌రెడ్డి నిలదీశారు. వైసిపి జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును తొలగించి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి నిర్ణయం దారుణం: ఖాదర్ భాషా



**రాయచోటి:** ఎన్టీఆర్ ను అవమానపరచడం అంటే తెలుగుజాతిని అవమానపరచడమేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మారిస్తే జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని ఖాదర్ బాషా హెచ్చరించారు.

## సంతబొమ్మాళిలో టీడీపీ శ్రేణుల ఆందోళన



**సంతబొమ్మాళి:** తెలుగుజాతికి అన్న ఎన్టీఆర్ అందించిన సేవలు మరవలేవని, ఆయన అందించిన సేవలుకు గుర్తుగా వైద్య విశ్వవిద్యాలయంకు నాడు ఎన్టీఆర్ పేరును చంద్రబాబు పెట్టడం జరిగిందని, ఇప్పుడు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం దుర్మార్గమని టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం జాతికి అవమానకరం

## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గం:



చిలకలూరిపేట: హెల్త్ యూనివర్సిటీకి నందమూరి తారక రామారావు పేరు తొలగించి, వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ చిలకలూరిపేటలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఎన్ఆర్టీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులను పోలీసులు అడ్డుకోవడం గందరగోళం ఏర్పడింది.

## అనంతపురంలో తెలుగుయువత నిరసన



అనంతపురం: మాజీ ముఖ్యమంత్రి పేరుపై ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైసీపీ ప్రభుత్వం తొలగించడాన్ని తెలుగుయువత నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని వారు ఖండించారు.

## జగన్‌రెడ్డి తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



నెల్లూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ నెల్లూరులో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వానికి పైశాచిక ఆనందం పొందడానికే తప్ప అభివృద్ధి చేద్దామనే ఉద్దేశమనే లేదన్నారు. జగన్‌రెడ్డి పేరు మార్చడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జగన్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతపురం అర్బన్‌లో నిరసన



కందుకూరులో టీడీపీ నేతల ఆగ్రహం



భీమిలిలో శ్రేణుల ఆందోళన



కనిగిరిలో శ్రేణుల నిరసనలు



చీపురపల్లిలో శ్రేణుల నిరసన



కర్నూలులో



ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో



కావలిలో



కదిరిలో శ్రేణుల నిరసన



కోటబొమ్మాళిలో

# ప్రభుత్వ నిర్ణయంపై ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రజ్వాలాలు



కొయ్యలగూడెంలో



నూజివీడులో



పెనుగొండలో



కురుపాంలో




ఒంగోలులో



ఫిరంగిపురంలో



మార్కాపురంలో



పాడేరులో శ్రేణుల పాలాభిషేకం



పోలవరంలో



నందికొట్కూరులో



పాలకొండలో



రాజాంలో



నరసన్నపేటలో



పలమనేరులో



సత్యవేడులో శ్రేణుల నిరసన



ఏలూరు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో



పత్తికొండలో కే.ఈ శ్యామ్‌బాబు



శ్రీకాకుళంలో


జనం మీకు గౌరవప్రదమైన పదవిని
ఇచ్చినా మీ బుద్ధులు
మారవా జగన్ రెడ్డీ?
భూములు
కబ్జా చేసినట్టు,
గనులు
దోచుకున్నట్టు,
ఇంకొకళ్ళ కష్టాన్ని
దోచుకునే
దొంగ మనస్తత్వం
మారదా?
ఆరోగ్య వర్సిటీకి
ఎన్టీఆర్ పేరు తొలగింపు
ఎన్టీఆర్ పోయి.. వైఎస్సార్!
ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీతో
మీకు గానీ, మీ తండ్రికి గానీ
ఏంటి సంబంధం?
పేరు మార్చే ఆలోచన
విరమించుకో!